
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
బుధవారం 4 డిసెంబరు 2024





రేషన్ దందా.. రూ. 32 కోట్లు

ఉచిత బియ్యం.. రూ.32 కోట్లు తెచ్చిపెడుతోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో నెల నెల అక్రమార్కులు, నేతలు, అధికారులు కలిసి రూ.32 కోట్లు తినేస్తున్నారు. పేదల కడుపు నింపాల్సిన బియ్యం అక్రమార్కుల బొక్కసాలను నింపుతోంది. గతంలో రేషన్ అక్రమాలపై గళమెత్తి.. ఇప్పుడు అధికారం చేపట్టిన నేతలు కూడా అదే తీరుగా దందా సాగిస్తున్నారు. అధికారం మారింది.. బియ్యం వ్యాపారులు మారారు. అంతే అక్రమాలు మాత్రం అప్పటిలాగానే కొనసాగుతున్నాయి. ఎండీయూ ఆపరేటర్లు కొందరు కార్డుదారులకు బియ్యం ఇవ్వకుండా నగదు ఇస్తున్నారు. కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యంలో సగానికిపైగా ఇలా తరలిపోతోంది. అధికార పార్టీ నేతలు కొందరు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. రేషన్ దందాలో అధికార పార్టీ నేతలు భాగస్వామ్యం ఉండటంతో అధికారులు మామూళ్లు పుచ్చుకుని అక్రమాలను పట్టించుకోవడంలేదు. కొన్ని ప్రాంతాల్లో ధైర్యం చేసి తనిఖీలకు వెళ్లినా రేషన్ మాఫియా ఏకంగా అధికారులపైనే దాడులకు దిగుతున్నారు. కాకినాడ పోర్టులో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తనిఖీలు, రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దందా చర్చ నేపథ్యంలో జిల్లాల్లోని పరిస్థితులు ఇలా ఉన్నాయి.

రెచ్చిపోతున్న బియ్యం మాఫియా

● పాలకులు మారినా ఆగని అక్రమాలు ● రాజకీయ ఒత్తిళ్లతో చేతులెత్తేస్తున్న అధికారులు ● వ్యవస్థలకు సవాల్ విసురుతున్న రేషన్ మాఫియా ● మంత్రి నాదెండ్ల ఇటీవల అక్రమాలు గుర్తించినా అధికారులు మౌనం ● కాకినాడలో ఉపముఖ్యమంత్రి తనిఖీలతో గుజరాత్‌కు తరలిస్తున్న అక్రమార్కులు

925 క్వింటాళ్ల బియ్యం గుర్తింపు

వినుకొండటౌన్: స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులోని వెంకటరమణ ట్రేడర్స్ రైస్ మిల్లు, విఠంరాజుపల్లి సమీపంలోని పిచికలపాలేనికి వెళ్ళే రహదారి వద్ద తిరుమల రైస్ మిల్‌లో ఇన్‌చార్జి డీఎస్‌వో నారదమణి, తహసీల్దార్ సురేష్‌నాయక్‌లు మంగళవారం తనిఖీలు చేశారు. వెంకటరమణ రైస్ మిల్లులో తెల్లగోతాల్లో నింపిన 700 క్వింటాళ్ళ బియ్యంతోపాటు రెండు రాసుల బియ్యాన్ని, తిరుమల రైస్‌మిల్లులో 470 బస్తాలను గుర్తించారు. పీడీఎస్ బియ్యం గుర్తించేందుకు వీలు లే కుండా పాలిష్ పట్టినట్లు అధికారులు తెల్చి వాటిని పరీక్ష లకు పంపారు. అయితే మిల్లుల్లో తనిఖీల సమాచారాన్ని అధికారులు గుట్టుగా ఉంచడంపై అనుమానాలకు తావిస్తోంది. ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ఆటోలో రెండు బస్తాల రాగులు, ఆరు బస్తాల జొన్నలను ఆటోలో పట్టణంలోని మసీదు సెంటర్‌లోని ఓ వ్యాపారి పట్టపగలు తరలించాడు. రాగు లు, జొన్నలు బ్లాక్‌మార్కెట్‌కు తరలింపుపై తహసీల్దార్‌ను వివరణ కోరగా రేషన్‌షాపులను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



తిమ్మాయపాలెం రోడ్డులోని వెంకటరమణ రైస్ మిల్లుల్లోని బియ్యాన్ని పరిశీలిస్తున్న సివిల్‌సప్లయ్ అధికారులు



కొమరెపూడి మిల్లులో ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు




చుండూరు మండల పరిధిలోని ఓ రైస్‌మిల్లులో రేషన్‌బియ్యం పట్టుకున్న అధికారులు (ఫైల్ ఫొటో)

(బాపట్ల, నరసరావుపేట - ఆంధ్రజ్యోతి)

పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తోన్న బియ్యం పంపిణీని నగదు బదిలీ పథకంగా అక్రమార్కులు మార్చారు. ఎండీయూ వాహనం వద్దే బియ్యం దందా బాహాటంగా సాగుతోంది. పౌరసరఫరాల శాఖ మంత్రి నేతృత్వం వహిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. బియ్యం కోటాకు బదులుగా కిలోకు రూ.8 నుంచి రూ.12 లెక్క గట్టి మరీ కార్డుదారులకు నగదు ఇస్తున్నారు. రేషన్ కార్డును కాపాడుకునేందుకు కొందరు నెలావారీగా బియ్యం తీసుకుని దళారులకు విక్రయిస్తున్నారు. మరికొందరు ఆ బియ్యాన్ని తినలేక ఎండీయూ ఆపరేటర్ల నుంచే నగదు తీసుకుంటున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని ఒక పట్టు పాలిష్ వేసి, గోతాలు మార్చి జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నిల్వల్లో సగానికిపైగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నదనేది బహిరంగ రహస్యం. రేషన్ పంపిణీపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. నెలవారీ తనిఖీలు నిర్వహించడాన్ని కూడా వారు విస్మరించారు. పల్నాడు.. గుంటూరు.. బాపట్ల జిల్లాల్లో 17,30,810 తెల్లకార్డులు ఉండగా ప్రతీ నెలా 2,55,977 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీటిలో 40 నుంచి 50 శాతం బియ్యం నిల్వలు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు అంచనా. అంటే దాదాపు 1.15 లక్షల క్వింటాళ్ల వరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. టోకు వ్యాపారి కిలో రూ.28 బియ్యం కొనుగోలు చేస్తుండగా ఈ ప్రకారం దాదాపు ప్రతి నెలా రూ.32 కోట్లకు బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. వైసీపీ అధికారంలో ఉండగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసిన వ్యాపారులనే కూటమి నేతలు కొందరు కొనసాగిస్తున్నారు. వైసీపీ పాలనలో పెద్ద ఎత్తున బియ్యం బ్లాక్ మార్కెట్ జరిగింది. అప్పట్లో బియ్యం అక్రమ నిల్వలను ప్రతిపక్ష నేతలు పట్టించారు. బియ్యం అక్రమ వ్యాపారంపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. అధికారం మారగానే బియ్యం అక్రమ వ్యాపారం నిరోధిస్తారని (మిగతా 8లో)

పాలిష్ పట్టి ఎగుమతి

కార్డుదారుల నుంచి కిలో రూ.8 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేస్తున్నారు. వీరి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి అక్రమార్కులు రూ.14 నుంచి రూ.16 వరకు కొనుగోలు చేస్తున్నారు. టోకు వ్యాపారి కిలో బియ్యం రూ.28 కొనుగోలు చేస్తున్నాడు. స్టాక్ పాయింట్‌లు ఏర్పాటు చేసుకుని రాత్రి వేళ్లలో బియ్యం సేకరించి ముందుగా ఏర్పాటు చేసుకున్న స్టాక్ పాయింట్లకు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల మిల్లులను లీజుకు తీసుకుని సేకరించిన బియ్యానికి ఒక పట్టు పాలిష్ వేసి గోతాలు మారుస్తున్నారు. 25.. 50 కేజీల ప్యాకింగ్ చేసి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో కాకినాడ పోర్టుకు బియ్యం నిల్వలు తరలించేవారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కాకినాడ పోర్టులో తనిఖీలతో బియ్యం బ్లాక్ మార్కెట్ రూటు మారింది. జిల్లాలో సేకరించిన బియ్యం నిల్వలను ప్రస్తుతం గుజరాత్‌కు తరలిస్తున్నట్లు అక్రమార్కులు బహిరంగంగానే చెబుతున్నారు.



- పునర్నిర్మాణ పనులకు క్యాబినెట్ ఆమోదం
- రూ.11,467 కోట్లు కేటాయింపుతో పనుల పరుగు
- లేఅవుట్ల అభివృద్ధి, భవనాలు, వసతులకు ప్రాధాన్యం
- గ్రామాలను జోన్లుగా విభజించి అభివృద్ధి పనులకు శ్రీకారం
- తొలి విడత పనుల్లో లేఅవుట్లకు అగ్రతాంబూలంపై రైతుల హర్షం

అమరావతికి నవకళ

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో అంధకారంలో చిక్కుకుపోయిన నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతికి నవకళ రాబోతోంది. రాజధాని పునర్నిర్మాణ పనులకు మంగళవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. ఐదేళ్ల క్రితం ఆగిపోయిన నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు రూ.11,467 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలకు సోమవారం సీఆర్డీఏ ఆమోదించగా, మంగళవారం రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దీంతో ఐదేళ్ల క్రితం ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులు ఇక చకచకా పరుగులు పెట్టనున్నాయి. తొలి విడత పనుల్లో అగ్రతాంబూలం లేఅవుట్లకు ఇవ్వడంపై రైతుల ఆనందానికి అవధులే లేకుండాపోయాయి. ఇప్పటికే తుది దశకు చేరిన గెజిటెడ్ ఉద్యోగుల భవనాలు, క్లాస్- 4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి రూ.594.54 కోట్లు కేటాయించింది. ఆ భవనాల వద్ద తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, వరద నీటి కాల్వలు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, భవన సంరక్షణ తదితర మౌలిక సదుపాయాల కోసం మరో రూ.226.26 కోట్లు కేటాయించింది. నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు రూ.594.36 కోట్లు కేటాయించారు. ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల నివాసాల కోసం రూ.516.6 కోట్లు కేటాయించారు.

రైతుల లే అవుట్ల అభివృద్ధికి భారీగా..

భూ సమీకరణ విధానంలో భూములిచ్చిన రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్ల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. తొలివిడతగా 8,496.3 ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, మంచినీటి సరఫరా, వరదనీరు, మురుగునీరు పారుదల, విద్యుత్, ఐటీసీ కేబుళ్లు, రోడ్ల వెంట (మిగతా 8లో)

సాగు సంఘాల ఎన్నికలు... మళ్లీ వాయిదా

వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగునీటి సంఘాల ఎన్నికలకు ముహూర్తం కుదరడంలేదు. 8న జరగాల్సిన మళ్లీ ఎన్నికలు మళ్లీ వాయిదా పడ్డాయి. వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేసినట్టు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ పూర్తయింది. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కూడా పూర్తి చేశారు. అయితే తదుపరి ఉత్తర్వులు విడుదలయ్యే వరకు ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 274 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటి పరిధిలో 2,628 టీసీ(టెరిటోరియల్ కానిస్టెన్సీ)లు ఉన్నాయి. ఒక్కో సంఘం పరిధిలో దాదాపు 12 టీసీలు ఉన్నాయి. తొలుత టీసీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. టీసీలకు ఎన్నికైన వారు నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. నీటి సంఘాలకు కాలువ ఎగువ భూముల పరిధిలోని టీసీని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే దిగువ భూముల టీసీని ఉపాధ్యక్షుడిగా ఎన్నికుంటారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. డీసీలు ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటుంది. 8న నీటి సంఘాలకు, 11న డీసీలకు, 14న ప్రాజెక్టు కమిటీకి జరగాల్సిన ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసింది.



ప్రొఫెసర్.. పాడుబుద్ధి

- వర్సిటీలో లైంగిక వేధింపుల పర్వం
- స్కాలర్స్ గోడు పట్టని ఉన్నతాధికారులు
- రక్షణ కోరుతూ ఎస్పీని ఆశ్రయించిన ఓ స్కాలర్

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ బాధ్యతలను మోస్తూనే చదువుపై ఆపేక్షతో డాక్టరేట్ కోసం మహిళా రీసెర్చ్ స్కాలర్స్ చేస్తున్న కృషిని అభినందించి ప్రోత్సహించాల్సిన కొందరు ప్రొఫెసర్లు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. మహిళా రీసెర్చ్ స్కాలర్స్‌కు గైడ్స్‌గా వ్యవహరిస్తున్న కొందరు ప్రొఫెసర్ల తీరు అత్యంత దారుణంగా ఉంటోందనే ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న లైంగిక వేధింపులపై ఓ మహిళా రీసెర్చ్ స్కాలర్ ఎస్పీని ఆశ్రయించడంతో వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన వివరాలు.. యూనివర్సిటీలో రెండేళ్లుగా రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్న ఓ మహిళపై ఓ ప్రొఫెసర్ కన్నేశాడు. ఈ క్రమంలో తన వద్ద స్కాలర్‌గా పనిచేస్తున్న ఓ యువకుడి ద్వారా రాయబారం నడిపి తనను గైడ్‌గా పెట్టుకోవాలంటూ ఆమెపై ఒత్తిడి తెచ్చాడు. అప్పటికే ఆమెకు మరో ప్రొఫెసర్ గైడ్‌గా ఉండడంతో తోటి స్కాలర్ సలహాను ఆమె తోసిపుచ్చింది. దీంతో ఆమెను ఇబ్బంది పెట్టాలని ప్రొఫెసర్ నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ ప్రొఫెసర్ వద్ద పనిచేసే స్కాలర్ మద్యం మత్తులో ఆమెతో అసభ్యంగా ప్రవర్తించగా ఆమె చెప్పు విసిరి అక్కడి నుంచి వచ్చేసింది. ఈ ఘటనపై దిశ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుకు సిద్ధమవగా ప్రొఫెసర్ ఫోన్ చేయగా విరమించుకుంది. అయితే ఆ స్కాలర్ ఆమెపై అట్రాసిటీ కేసు బనాయించాడు. దీంతో మహిళా స్కాలర్ విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా తాను కేసు ఉపసంహరించుకోవాలంటే 5 లక్షలు నగదు, వర్సిటీలో ఉద్యోగం ఇవ్వాలని షరతు విధించాడు. అయితే ఆ డిమాండ్లు తమ పరిధిలోవి కాకపోవడంతో ప్రిన్సిపాల్ కేసు విషయంలో ఏమీ చేయలేకపోయారు. దీంతో సంబంధిత ఆచార్యుడిని ప్రిన్సిపాల్ తదితరులు సంప్రదించగా ఆమె పార్ట్ టైం స్కాలర్‌గా మార్చుకోవాలని షరతు విధించగా ఆమె నిరాకరించింది. చివరకు ఎస్సీ, ఎస్టీ కేసులో కోర్టులో పోలీసులు చార్జిషీటు దాఖలు చేయగా మహిళా స్కాలర్ వాయిదాలకు తిరుగుతున్నారు. ప్రస్తుతం ఆమె థీసెస్‌ను సమర్పించింది. ఆ కమిటీలో సభ్యుడైన సదరు ఆచార్యుడు ఆ థీసెస్‌ను తిరిగి ఇవ్వకపోవడంతో దానికోసం ఆమె ఆయన వద్దకు వెళ్లగా తనను ఎందుకు గైడ్‌గా పెట్టుకోలేదని నిలదీశాడు. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి తనను గైడ్‌గా మార్చుకుంటేనే థీసెస్ ఇస్తాననగా ఆమె లొంగలేదు. ఈ క్రమంలో శనివారం భోజనానికి బైక్‌పై వెళ్తున్న ఆమెను రాంగ్ రూట్లో ఎదురుగా వచ్చి కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత ఆ ప్రొఫెసరు, ఆయన అనుచర స్కాలర్ అందరూ చూస్తుండగానే ఆమెను దుర్భాషలాడారు. అనంతరం బాధిత మహిళ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తిరిగి సోమవారం ఎస్పీ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేశారు. తనకు సంబంధిత ఆచార్యుడు, ఆయన వద్ద పనిచేసే స్కాలర్ నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

ఆత్మ విశ్వాసంతో రాణించాలి

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కలెక్టర్ నాగలక్ష్మి



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, వేదికపై గళ్లా మాధవి, కోటేశ్వరరావు

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతులు అవకాశాలను అందిపుచ్చుకుని ఆత్మవిశ్వాసంతో రాణించాలని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సమగ్రశిక్ష ద్వారా భవిత సెంటర్ల ఏర్పాటు చేసి విద్య, వైద్య చికిత్సలు అందిస్తుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దివ్యాంగులుపై ఎంతో ప్రేమ ఉందని వారి అభ్యున్నతి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలుత విభిన్న ప్రతిభావంతులైన పిల్లలతో కేక్ కట్ చేయించి, వారికి వివిధ పోటీలు నిర్వహించారు. ముగ్గురు దివ్యాంగులకు ల్యాప్‌టాప్ లు మరో ముగ్గురికి స్మార్ట్ ఫోన్లు అందించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులశాఖ ఏడీ సువార్త, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, పశ్చిమ తహసీల్దారు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నాడు.



నృత్యం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

ఈ-నామ్‌ని పాటించాల్సిందే

● జీరో, కటింగ్, బిల్ టూ బిల్ వ్యాపారాలు నిలిపేయాలి
● ఉదయం 8 గంటల వరకే సరుకు రాకకు అనుమతి
● 7 గంటలకు బిడ్డింగ్, ఆ వెంటనే కాటాలు మొదలు కావాలి
● మిర్చి వ్యాపారుల సమావేశంలో మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈనామ్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ప్రభుత్వ ఆదేశాలకు లోబడే ఎవరైనా యార్డులో కార్యకలాపాలు కొనసాగించుకోవాలి. నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకొంటామని మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు ఆయన గుంటూరు మిర్చియార్డు పరిపాలన భవనంలో ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులు, వేమెన్‌లతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈనామ్ అమలులో ఏమైనా లోపాలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అవకాశం ఉంది, అంతేకానీ ఆ విధానానికి వ్యతిరేకంగా ఏమి చేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. మిర్చియార్డు సీజన్ ప్రారంభం కాబోతున్న దృష్ట్యా ఏ రోజు వచ్చిన సరుకు ఆ రోజు బయటకు వెళ్లేలా చూడాల్సి ఉంది. ఇందుకోసం ఉదయం 8 గంటల వరకు మాత్రమే యార్డులోనికి లారీలను అనుమతిస్తామన్నారు. ఉదయం 7 గంటలకే బిడ్డింగ్ మొదలు పెట్టి ఆ వెంటనే కాటాలు వేసేలా చూస్తామని చెప్పారు. గేట్ ఎంట్రీ వద్ద లాట్ ఐడీల ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకొంటామని, సిస్టమ్‌లు, ట్యాబ్‌ల సంఖ్య పెంచి అదనపు డీఈవోలను నియమిస్తామన్నారు. యార్డులోకి వాహన ప్రవేశం, నిష్క్రమణ రెండూ తప్పనిసరిగా ఆన్‌లైన్ లాట్ ఐడీ, గేట్ పాస్ ఈనామ్‌లో రూపొందించబడిందని నిర్ధారించుకోవాలని, మాన్యువల్ గేట్‌పాస్ పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు. లైసెన్సు పొందిన తూకందారులందరికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి. ఐడీ కార్డులు, యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలన్నారు. యార్డులో రికార్డులను సరిగ్గా తనిఖీ చేసి యార్డులో కాటాదారుల భౌతిక ఉనికిని క్రాస్‌చెక్ చేస్తామన్నారు. లావాదేవీలు అన్ని ఈనామ్‌లో అమలయ్యేలా సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పిస్తాం. పొరుగుసేవలతో పాటు రెగ్యులర్ సిబ్బందిని సరైన డ్యూటీ ఆర్డర్‌లతో రొటేషన్ ప్రాతిపదికన తగిన ప్రదేశాలలో నియమిస్తామన్నారు. జీరో, బిల్ టూ బిల్, కటింగ్ బిజినెస్‌లు పూర్తి నియంత్రించాలి. అలానే మచ్చుకాయలు తీయడాన్ని కూడా నిలిపేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న వ్యాపారస్థులు మాట్లాడుతూ బిల్ టూ బిల్ వలన రైతు, మార్కెట్ కమిటీ, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదన్నారు. ఒక వ్యాపారి వద్ద తగినంత క్రెడిట్ లేకపోతే మరో వ్యాపారి పేరుతో రైతు సరుకుని విక్రయిస్తున్నామన్నారు. రైతు తీసుకొచ్చిన సరకుకు ఒక లాట్ ఐడీని ఉత్పత్తి చేస్తున్నారని, అయితే ఆ రైతు యార్డులో వేర్వేరు దుకాణాల్లో సరుకు అమ్ముతున్నారని, దాని వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కటింగ్, జీరో బిజినెస్‌లు పూర్తిగా నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డీడీ ఝాన్సీరాణి, సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ వినుకొండ ఆంజనేయులు, సెక్రెటరీలు సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, వ్యాపార సంఘాల నాయకులు ఎల్ అప్పిరెడ్డి, పమిడి కృష్ణ, సుధాకర్, నరేంద్ర, తోట రామకృష్ణ, కర్లపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ క్రీడా పాలసీ ఉత్తమం
● ఏఎన్‌యూలో వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు వేడుకల్లో శాప్ ఛైర్మన్ రవినాయుడు
6

వ్యవసాయ రంగంలో పీజీ విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు
● యారాతో ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒప్పందం

కోడిపోరు 8
◆ వీరారాధన ఉత్సవాల్లో నాలుగో రోజు
◆ మాచర్ల కోడితో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి
◆ గురజాల కోడితో గుడివాడ ఎమ్మెల్యే రాము

ఆంధ్రప్రదేశ్ క్రీడా పాలసీ ఉత్తమం

- శాప్ చైర్మన్ రవి నాయుడు
- ఏఎన్‌యూలో ముగిసిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ క్రీడా పాలసీ ఎంతో ఉత్తమంగా నిలుస్తుందని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో మంగళవారం అంతర యూనివర్శిటీల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాజధానికి అతి దగ్గరలో ఉన్న ఈ యూనివర్సిటీ క్రీడా యూనివర్సిటీగా రూపాంతరం చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. క్రీడాకారులు ఓటమిని విజయానికి మెట్టుగా తీసుకోవాలని ఆయన సూచించారు. నూతన క్రీడా పాలసీ ద్వారా రానున్న రోజుల్లో రాష్ట్రంలో జాతీయస్థాయి క్రీడలతో పాటు ఒలింపిక్స్ కూడా నిర్వహించే అవకాశాలు ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌లు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నా రని పేర్కొన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న వీసీ గంగాధరరావు, రెక్టార్ కే.రత్న షీలామణి, రిజిస్ట్రార్ సింహాచలం, క్రీడా శాఖ అధిపతి పాల్‌కుమార్‌లను అభినందించారు. వీసీ గంగాధరరావు మాట్లాడుతూ గెలిచిన క్రీడాకారులను అభినందించారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రాణించి ఆయా వర్సిటీలకు పేరు తేవాలని సూచించారు. రెక్టార్ రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జీ సింహా చలం, వ్యాయామ విద్య డైరెక్టర్, పోటీల నిర్వహణ కార్యదర్శి ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాన్సన్, ఆచార్య ప్రమీల రాణి, వెయిట్ లిఫ్టింగ్ పోటీల పరిశీలకులు బీ వెంకట రామయ్య, ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, రాష్ట్ర ఒలింపిక్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కార్యదర్శి దిల్షా బాబు, ఒలింపియన్ మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఓవరాల్ విజేత మంగుళూరు యూనివర్సిటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నాలుగు రోజుల పాటు జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీ లలో టీం ఛాంపియన్‌షిప్‌ను మంగళూరు యూని వర్సిటీ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో తిరువల్లూరు యూనివర్సిటీ నిలువగా, సావిత్రి బాయి పూలే యూని వర్సిటీ మూడవ స్థానంలో నిలిచింది. పోటీల చివరి రోజు ఫలి తాలను పోటీల నిర్వాహక కార్యదర్శి, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పీపీఎస్ పాల్ కుమార్ వెల్లడించారు.

చివరి రోజు ఫలితాలు

109 కేజీల విభాగంలో మంగళూరు యూనివర్సిటీ క్రీడాకారుడు ప్రత్యూష్



ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న మంగళూరు యూనివర్సిటీ

312 కేజీల బరువులెత్తి బంగారు పతకాన్ని గెలుపొందారు. జై నారాయణ వ్యాస్ యూని వర్సిటీ క్రీడాకారుడు వినోద్ లఖానీ 308 కేజీల బరువులెత్తి వెండి పతకం, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ క్రీడాకారుడు ఎన్‌పీ అమల్ కాంస్య పతకం పొందాడు.

ప్లస్ 109 కేజీల విభాగంలో

మహారాజ గంగా సింగ్ యూనివర్సిటీ క్రీడాకారుడు కేశవ్ బిస్సా 335 కేజీల బరువులు ఎత్తి బంగారు పతకాన్ని సాధించారు. మంగళూరు యూనివర్సిటీ క్రీడాకారుడు జోష్వా రాజకుమార్ 297 కేజీల బరువులెత్తి వెండి పతకాన్ని , యోగి వేమన యూని వర్సిటీ క్రీడాకారుడు గోగులోతు రాజశేఖర్ 295 కేజీల బరువులెత్తి కాంస్య పతకం సాధించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.20
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	98,107,118
చికెన్ విత్ స్కిన్	190.00
చికెన్ స్కిన్ లెస్	200.00

కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రా కుర్రాడు కార్తీక్ రెడ్డికి నాలుగు పతకాలు



గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సౌత్ ఆఫ్రికాలోని డర్బన్ వేదికగా నవంబరు 28 నుండి డిసెంబరు 1 వరకు జరిగిన కామన్ వెల్త్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 పోటీలలో రాష్ట్రానికి చెందిన అరబండి కార్తీక్ రెడ్డి నాలుగు కాంస్య పతకాలు గెలుచ కొని అంతర్జాతీయ వేదికపై తెలుగు వారి ఖ్యాతిని నిలబెట్టాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఎలైట్, క్లబ్ కేటగిరీలలో వేర్వేరు విభాగాల్లో పోటీ పడిన కార్తీక్ రెడ్డి, పసిడి, రజిత (రెండు), కాంస్య పతకాలు కైవసం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షించాడు. తన ప్రతిభతో దేశాన్ని గర్వపడేలా చేసిన కార్తీక్ రెడ్డి, భారత్ కరాటే కు గొప్ప పేరు తీసుకువచ్చాడని భారత కరాటే హెడ్ కోచ్ కొండ్రు కీర్తన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కామన్ వెల్త్ కరాటే ఛాంపియన్ షిప్ 11వ ఎడిషన్ లో భారత్ కు ప్రాతినిధ్యం వహించి నాలుగు పతకాలతో మెరవడం పై నిర్వాహకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. తన కుమారుడు అంత ర్జాతీయ వేది కలపై రాణించడంపై తండ్రి హైదరాబాద్ మేడ్చల్ సెంట్రల్ జీఎస్టీ కమిష నర్ ఎ చంద్రశేఖరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆయన గతంలో గుంటూరు సీజీఎస్టీ కమిషనర్‌గా, విజయవాడ కస్టమ్స్ కమిషనర్‌గా పనిచేశారు.

ఎస్పీ చొరవతో వలస కార్మికులకు విముక్తి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ చొరవతో 10 మంది వలస కార్మి కులకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగింది. మహారాష్ట్రలో ఓ కాంట్రాక్టర్ వద్ద చిక్కుకున్న తమ వారికి విముక్తి కల్పించాలని కుటుంబ సభ్యులు ఎస్పీని కోరడంతో కార్మికుల విడుదల కోసం ఆయన ప్రత్యేక చొరవ చూపారు. గుంటూరు నగరం నుండి తాపీ పనుల నిమిత్తం సుమారు రెండు నెలల క్రితం 10 మంది కార్మికులు హైదరాబాదుకు వలస వెళ్లారు. అక్కడ పనులు అయిపోవడంతో, మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలోని గెవ్రాయ్‌లో తాపీ పనుల నిమిత్తం వెళ్లారు. తాపీ పనులకు బదులు డ్రైనేజీ పనులను పుర మాయించి సరైనవసతి, భోజనం పెట్టకుండా సుమారు నెల రోజులుగా యజమాని వేధించాడు. పారిపోవ డానికి యత్నించిన వారిని యజమాని కొట్టడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ సమా చారాన్ని కార్మికులు తమ కుటుంబ సభ్యులకు తెలియ జేయడంతో వారు ఎస్పీని వేడుకున్నారు. వెంటనే స్పందించిన ఎస్పీ, నగరంపాలెం ఎస్సై బాషా నేతృ త్వంలోని ప్రత్యేక బృందాన్ని మహారాష్ట్రకు పంపి.. వారిని గుంటూరుకు తీసుకు వచ్చారు. కార్మికుల కష్టానికి తగిన వేతనం సుమారు రూ.93 వేలు కూడా యజమాని నుండి ఇప్పించారు.

న్యాయమూర్తుల పదోన్నతుల బదిలీలు

గుంటూరు(లీగల్), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 15 కోర్టుల్లో పని చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జిలకు సీనియర్ సివిల్ జడ్జిలుగా పదోన్నతి కల్పించి వారిని మరో ప్రాంతానికి బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరులోని నాలుగవ అద నపు సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న ఎమ్ కుముదినిని ఇక్కడే ఖాళీ గా ఉన్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. ఖాళీ అయిన ఆమె స్థానంలో ప్రస్తుతం నూజివీడులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న కే హరి బాబును పదోన్నతిపై నియమించారు. పొన్నూరులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎం అంజనీ ప్రియదర్శినిని పదోన్నతిపై మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు.

2025లో కార్మికులకు ఇచ్చే వేతనంతో కూడిన సెలవులు ఇవే

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది 2025 సంవత్సరానికి గాను కార్మికులకు ఇచ్చే వేతనంతో కూడిన సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు ఉమ్మడి గుంటూరు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల సంయుక్త కార్మిక కమిషనర్ ఎస్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 26న రిపబ్లిక్‌డే, మే1 న మే డే, ఆగస్టు15న స్వాతంత్ర్యదినోత్సవం, అక్టోబరు2న గాంధీ జయంతి, నవం బరు1న రాష్ట్ర అవతరణ దినోత్సవం జాతీయ సెలవులుగా, జన వరి 15న కనుమ, మార్చి 3న రం జాన్, ఆగస్టు 27న వినాయక చవితి, డిసెంబరు 25న క్రిస్మస్ సెలవులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.


ఒప్పందం పత్రాలను అందుకుంటున్న వీసీ శారద జయలక్ష్మి, యారా ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మంజుల

యారాతో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒప్పందం

తాడికొండ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): అత్యంత సంక్లిష్టమైన వ్యవసాయ విద్య వైపునకు విద్యార్థినులను మళ్లించేందుకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అడుగు ముందుకు వేసింది. వ్యవసాయ రంగంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసే విద్యార్థినులకు స్కాలర్ షిప్‌లు అదించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈమేరకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బెంగుళూరుకు చెందిన అంత ర్జాతీయ సంస్థ యారా ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాయిల్ సైన్స్, క్రాప్ ఫిజియాలజీ మొదలగు సబ్జెక్టుల్లో రెండేళ్ల పాటు పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థినులకు ఈ సంస్థ స్కాలర్ షిప్‌లు మంజూరు చేయనుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇది అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఒప్పంద పత్రాలను వీసీ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి,యారా ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మంజుల బీఎస్ మార్చుకున్నారు.

ఆరు రైల్వేస్టేషన్లలో పార్శిల్ కార్యాలయాల మూత

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైల్వే శాఖ ఎంతో ఆర్భా టంగా ప్రారంభించిన పార్శిల్ కార్యాలయాలను తక్షణం మూసి వేయా ల్సిందిగా ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నుంచి ఆదేశాలు వెలు వడ్డాయి. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం ఆరు స్టేషన్లలో ఈ పార్శిల్ కార్యాలయాలు బుధవారం నుంచే మూతపడ నున్నాయి. బుకింగ్, రిసీవింగ్ రెండూ నిలిపేయనున్నారు. డివిజన్ పరిధిలో సత్తెన పల్లి, పేరేచర్ల, పిడుగురాళ్ల, నంబూరు, మాచర్ల, దిగువమెట్ట రైల్వేస్టేష న్లలో ఏర్పాటు చేసిన పార్శిల్ కార్యాలయాలకు తగిన ఆదరణ లేని కార ణంగా రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. దీంతో, సరుకు ఎగుమతి, దిగుమతి చేసుకొనేవారు ప్రత్యామ్నాయ రైల్వే స్టేష న్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. మిర్చి, అపరాలు, ధాన్యం, ఎరువులు, పురుగుమందులను ఎక్కువగా పల్నాడులోని వివిధ ప్రాంతాల్లో ఎగుమతి/దిగుమతి చేసుకొంటుంటారు. దీనిని పరి గణన లోకి తీసుకొని రైల్వే శాఖ పార్శిల్ కార్యాలయాలను ప్రారంభించి వీటి సేవలను వినియోగించు కోవాల్సిందిగా స్థానిక వ్యాపారులకు విజ్ఞప్తి చేసింది. అయితే, ఆశించినంత స్పందన కనిపించలేదు. సుమారు ఏడా దికి పైగానే చూసినా స్పందన లేకపోతుండటంతో పార్శిల్ కార్యాలయా లను శాశ్వతంగా మూసేయాలని నిర్ణయం తీసుకొంది.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

వట్టిచెరుకూరు, డిసెం బరు 3 (ఆంధ్ర జ్యోతి) : ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. మండలంలోని ముట్లూరులో పునీత శౌరి దేవాలయ తిరునాళ్ళ మంగళ వారం కన్నుల పండువగా సాగింది. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య ఆరా ధన మందిరాన్ని ప్రారంభించారు. తేరు ఉత్సవం రాత్రి నుంచి తెల్లవారు జాము వరకు కొనసాగింది.

40,893 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 42, 929 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,893 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి వినుకొండ అంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 39,454 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయ లకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	15000	334	7500	14500
నెంబరు. 5	8500	11200	నెంబరు.5	10000	12000
273	8000	8000	273	9500	14000
341	8000	12500	341	7500	14000
4884	14500	14500	4884	11500	11500
సూపర్ 10	10500	10500	సూపర్ 10	10000	12000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8500	16300	తేజ	7500	16500
బ్యాడిగి	8000	14500	బ్యాడిగి	8000	13000
దేవనూరు డీలక్స్	9000	13500	దేవనూరు డీలక్స్	10500	12000
తెల్లకాయలు	4000	11000	తెల్లకాయలు	4000	10200

8న విద్యార్థులకు భక్తి పాటల పోటీలు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంపత్‌నగర్ శ్రీరామనామ క్షేత్రంలో ఈ నెల 8న పాఠశాల స్థాయి విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శులు ఆర్‌వీ లీలాసుందరి, మస్తాన్‌రావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ 98వ శ్రీరామ కోటి మహోత్సవాలను పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 10 సంవత్సరాల లోపు విద్యార్థులకు దాశరథి శతకంలోని పాటల పోటీలు, 10-15 మధ్య వయసు కలిగిన విద్యార్థులకు భగవద్గీత మూడో అధ్యాయంలోని (కర్మయోగం)1 నుంచి 21వ శ్లోకాల వరకు, తులసీదాసు విరజిత హనుమాన్ చాలీసా, భక్తి పాటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9885790942 అనే నెంబరును సంప్రదించాలని సూచించారు.

ప్రణాళిక లక్ష్యాలు అధిగమించాలి : కలెక్టర్



వివిధ శాఖల జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ శాఖలకు 200 రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి పురోగతిపై శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ని డిసెంబరు రెండో వారంలో నిర్వహించనున్నారని, యాక్షన్ ప్లాన్‌లో శాఖల వారీగా నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులు వేగవంతం చేసి పనుల పురోగతిపై అప్‌డేట్ నివేదిక అందించాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పొలాలకు మంజూరు చేసిన డ్రిప్, స్ప్రింకర్లు ఏర్పాటు, మన బడి - మన భవిష్యత్ పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో మరమ్మతులకు జిల్లా మినరల్ నిధులు వినియోగాన్ని పరిశీలించాలన్నారు. శ్రీ శంకరన్ నాలెడ్జి సెంటరు పనులు పూర్తి చేయాలన్నారు. పశుసంవర్థక శాఖ, మెప్మా, డీఆర్‌డీఏ, విభిన్న ప్రతిభావంతులు, ఉద్యాన శాఖ, పరిశ్రమల శాఖ, ఉపాధి హామీ పథకం, ఏపీఐఐసీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐసీడీఎస్, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, విద్యుత్, కార్మికశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్, వైద్యారోగ్య శాఖలలోని కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఓ శేషశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకలి, అశాంతికి మూలం అసమానతలే

● ముప్పాళ్ళ ప్రసాదరావు

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మానవుడి ఆకలి, అశాంతికి మూలం అసమానతలేనని విశ్లేషకులు ముప్పాళ్ళ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఆకలి, అశాంతిని అధిగమించగలమా' అన్న అంశంపై జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. మనిషి విజయం చరిత్రలో ఆకలి, అశాంతి రెండూ మాయని మరకలని, ఈ రెండు మరకలు పూర్తిగా చెరిగిపోయేంత వరకు మనిషి ఎన్ని విజయాలు సాధించినా అవేవీ మానవాళికి ఊరటనివ్వలేవన్నారు. అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందుకున్న మనిషి అమరత్వాన్ని సాధించే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారని, అయితే ఆకలి సమస్యకు శాశ్వత పరిష్కారానికి నేటికీ కనుక్కోలేకపోవడం మాత్రం ముమ్మాటికి మనిషి వైఫల్యమేనన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే అన్ని దేశాలు పరస్పరం సహకరించుకుంటూ ఆకలి, అశాంతి సమస్యలు అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ఆర్‌వీ సింగరయ్య, సీహెచ్ సుబ్బారెడ్డి, మల్లేశ్వరరావు తదితరులున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు డిమాండ్ చేశారు. నగర భవన నిర్మాణ సంఘం(సీఐటీయూ) డొంక రోడ్ జోన్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తయినా బోర్డును పునరుద్ధరించలేదన్నారు. డొంక రోడ్డు జోన్ కార్యదర్శి పోలే విమల్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 9న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మురికిపూడి సారధి కే శ్రీనివాసరావు జే.రాజు, బ్రహ్మయ్య, రాఘవయ్య, ప్రేమానందం, శివ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం చేయూత

● టీడీపీ జోన్-5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర



నిర్మల్ హృదయ్‌లో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కోవెలమూడి రవీంద్ర, కార్పొరేటర్లు

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనందిస్తోందని టీడీపీ జోన్-5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) అన్నారు. గుంటూరు బ్రాడీపేటలోని నిర్మల్ హృదయ్‌లో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారికి దుప్పట్లు, పండ్లు, అందజేశారు. ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిల్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వృద్ధుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచి ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, శ్రీవల్లి, మర్రిపాటి శ్రీను, పి.వాసు, కొల్లి అనిల్, లక్ష్మీనారాయణ, కన్నెగంటి బాలకృష్ణ, విక్రమ్ పెద్ది, నిర్మల్ హృదయ్ చారిటీ వారు పాల్గొన్నారు.

దివ్యాంగులు వైకల్యాలను అధిగమించి విజయం సాధించాలి

● సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మి

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దని, లోపాలను శాపాలుగా భావించవద్దని సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. శారదానికేతన్ స్కూల్‌లోని భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విజయలక్ష్మి మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర భవిత కోసం దివ్యాంగులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా సహితా విద్యా కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ భవిత కేంద్రాలలో ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య, స్పీచ్ థెరపీ అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు నాగేంద్రమ్మ, రమణయ్య, జ్యోతి కిరణ్ పాల్గొన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

జీవితాన్ని జయిస్తూ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు చేయూతనిద్దాం

● సీనియర్ సివిల్ జడ్జి లీలావతి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి లీలావతి

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదు ర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు చేయూతనిద్దామని, వారిని గౌరవిద్దామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలా వతి అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజాగారితోట లోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ దివ్యాంగులు శారీరక వైకల్యాన్ని మరచి మనోధైర్యంతో ఎదగాలన్నా రు. గుంటూరు తూర్పు ఎంఈవో ఖుద్దూస్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు, బడికి వెళ్లే వారికి ఎస్కార్ట్, రవాణా అలవెన్సులు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని పొదిలి మేరీ రాజేశ్వరిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో- 2 జ్యోతి కిరణ్, పాఠశాల హెచ్‌ఎం గురుబ్రహ్మం, ఉపాధ్యాయులు సుజాత, ఆసియా భాను, భారతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి జడ్పీటీసీలు కీలకపాత్ర పోషించాలి

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల స్థాయిలో పార్టీ బలోపేతం కోసం జడ్పీటీసీలు ప్రధాన పాత్ర పోషించాలని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు సూచించారు. గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జడ్పీటీసీలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ భవిష్యత్తులో మనమందరం కలిసికట్టుగా పని చేస్తూ ముందుకు సాగుతూ మరల వైసీపీ జెండా ఎగర వేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పార్టీ కోసం జడ్పీటీసీలు బలంగా నించోవడం శుభ పరిణామమన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పొన్నూరు ఇన్‌చార్జ్ అంబటి మురళి, డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు (డైమండ్ బాబు), మిర్చి యార్డు మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులున్నారు.

మెగా పేరెంట్స్, టీచర్ సమావేశం విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జీటీ రోడ్డులోని కార్యాలయంలో ఎన్‌టిఏ నూతన సభ్యులు ఎమ్మెల్యే మాధవిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఏ నాయకులు షేక్ అబ్దుల్ ఖలీల్,పి సాయివిశ్వనాథ్, పి.లలితబాబు, ఎన్.వేణుగోపాలరావు, కెవి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మాధవికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎన్‌టీఏ నాయకులు



ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రత్న మహిపాల్‌రెడ్డి

ప్రతి ఖాతాదారుడు పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదగాలి

● జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రత్న మహిపాల్‌రెడ్డి

గుంటూరు సిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఎడల నమ్మకంగా ఉండి పెద్ద మొత్తంలో సబ్సిడీ లోను తీసుకొని పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదగా లన్నది భారతీయ రిజర్వు బ్యాంకు ఉద్దేశమని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రత్న మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గుంటూరు పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ మీటింగ్ హాలులో భారతీయ రిజర్వు బ్యాంకు సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అందరూ సేవా దృక్పథం కలిగి ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష లాంటి ఇన్సూరెన్స్‌లను ప్రజలు తెలుసుకొనే విధంగా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలు, బ్యాంకులో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడు తూ ప్రతి ఖాతాదారుడు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, రిజర్వు బ్యాంకు సేవలు మారు మూల గ్రామాల్లోని అందరికీ చేరాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ బ్యాంకు కన్నవారితోట శాఖ మేనేజర్ వై నాగరాజు, ఎస్‌ఎఫ్‌ఐఆర్‌డీ సంస్థ డైరెక్టర్ రవిప్రదీప్, మెప్మా పట్టణ కమ్యూనిటీ ఆర్గనైజర్ సయ్యద్ అహ్మద్, రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరావు, షేక్ బాజీ పాల్గొన్నారు.

అరండల్ పేటలో యువతి అదృశ్యం



హిమని భిక్షపతి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అరండల్ పేట 12/3కి చెందిన పణిధరపు వెంకట నాగ హిమని భిక్షపతి (27) అనే యువతి అదృశ్యమైంది. ఈనెల 2న అర్ధరాత్రి అందరూ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమె ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయింది. కొంతకాలంగా ఆమె మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తండ్రి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఆచూకీ తెలిసినవారు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలని పోలీసులు కోరారు.

నైపుణ్య శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్నూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కర్నూరపు రామకృష్ణ ప్రభు, కమిటీ మెంబర్ కర్నూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

'మహిళా మీ కోసం'పై అవగాహన

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని విద్యాసంస్థల వద్ద మహిళా మీ కోసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కల్పిం చారు. అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ సీఐ వీరాస్వామి పర్యవేక్షణలో అన్ని విద్యాసంస్థలు, కాలేజీల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా - మీకోసం అనే కార్యక్రమం లో మహిళల రక్షణలో భాగంగా ఏదైనా సమస్య వస్తే 974641464 గానీ, 112 కాల్ చేసి సహాయం పొందవచ్చన్నారు.




విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు

8న జిల్లా స్థాయి పాటల పోటీలు

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 8న గుంటూరులో జిల్లా స్థాయి పాటల పోటీలు ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తునట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు తెలిపారు, స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ గుంటూరు సీపీఐ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించే పోటీలకు జిల్లాలోని కవులు, కళాకారులు, రచయితలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు.

దివ్యాంగులకు యూనివర్సిటీలో పూర్తి సహకారం

● ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య గంగాధరరావు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య గంగాధరరావు

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉంటాయని అందులో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కే గంగాధరరావు వెల్లడించారు. మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతుల కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పేరుందిన నిక్ కాళ్లు, చేతులు లేకపోయినా ప్రపంచంలో గొప్ప మోటివేషనల్ స్పీకర్‌గా నిలిచారన్నారు. అలాగే సుధా చంద్రన్, రవీంద్రజైన్ వంటి వారు ఎంతోమంది దివ్యాంగుల ప్రత్యేకతను చూపారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు లోపాలు ఉండొచ్చు కానీ వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమిస్తారన్నారు. దివ్యాంగులకు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దివ్యాంగులకు వర్సిటీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పూదోట ఆంటోనీ సునీల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు 2016 చట్టం అమలు చేసినట్లయితే ఆర్థికంగా, సామాజికంగా తమకు రావలసిన హక్కులు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కే. రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, ఆచార్య ఆర్‌వీఎస్‌ఎస్ ఎన్.రవికుమార్, మాజీ లైబ్రరీయన్ డాక్టర్ కోడెల వెంకటరావు, ఆచార్య సురేష్ కుమార్, వికాస కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు, కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య, వర్సిటీ ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

● సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. నియోజకవర్గంలోని పలువురికి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె రూ.10,60,661 సీఎం సహాయ నిధి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపద కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకులాగా అండగా నిలుస్తున్నారని, సహాయ నిధి కింద లక్షలాది రూపాయలు మంజూరు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో ప్రజల నుంచి వచ్చే వినతులు, సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు మంజూరుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని, ప్రజలు ఎవరూ గందరగోళానికి గురికావద్దని ఎమ్మెల్యే మాధవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, బండారు వెంకటేశ్వరావు, దళవాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నంబూరులో జరగబోయే ఇస్తేమాకి సకల సదుపాయాలు

● ఎమ్మెల్యే నసీర్, కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జనవరి 11, 12, 13 తేదీల్లో నంబూరులో జరగబోయే ఇస్తేమాకి ప్రభుత్వం తరుపున సకల సదుపాయాలు కల్పిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తబ్లిక్ మరకస్ గుంటూరు చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్టు సభ్యులతో కలిసి కలెక్టర్ అధ్యక్షతన ఎమ్మెల్యే నసీర్ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తబ్లిక్ జమాత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇస్తేమా నిర్వహణకు ముఖ్యంగా క్లీనింగ్, శానిటరీ కోసం మున్సిపల్ సిబ్బందిని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పోలీస్ సిబ్బందిని సమకూర్చాలన్నారు. వాటిని పర్యవేక్షించేందుకు ఆర్డీవోతో కూడిన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించాలన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, వారికి ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అబ్దుల్ సలాం, ఖాసిం ఖాన్, ఇబ్రహీం, మహమ్మద్ ఉమర్, ఫారూఖ్, అహ్మద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ నాగలక్ష్మితో సమావేశమైన తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ సంస్మరణ దినంగా ప్రకటనపై హర్షం

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): భాష ప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు మరణించిన డిసెంబరు 15ను ఆత్మార్పణ సంస్మరణ దినంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు కేబినెట్ సమావేశంలో ఆమోదించటంపై ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్, టీడీపీ నాయకుడు కొనకళ్ళ సత్యం, వాణిజ్య విభాగం నాయకుడు తల్లంశేఖర్‌లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసి హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అరవపల్లి శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నాయకులున్నారు.



మంత్రి లోకేశ్‌కు అభినందనలు తెలియజేస్తున్న ఆర్యవైశ్య నాయకులు వరప్రసాద్, సత్యం, శేఖర్‌లు

కేఎల్‌పీలో ఘనంగా కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాలలో కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరిలో సాంకేతిక, డిజిటల్ విధానంపై అవగాహన పెంపొందించాలని డిసెంబరు 2న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డిజిటల్ రంగం ఎలా రోజురోజుకు వృద్ధి చెందుతుందో విద్యార్థులు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. పిన్సిపల్ జి.రత్తయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువులో అవసరమయ్యే పైథాన్ లాంగ్వేజ్ పాఠశాల స్థాయి నుంచే పరిచయం చేస్తూ విద్యార్థులకు డిజిటల్ రంగంలో ఉన్నతమైన స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు

ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌కు సేవా పురస్కారం

గుంటూరు(విద్య), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక టీజేపీఎస్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా, జిల్లా జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారిగా విధులు నిర్వ హిస్తున్న డాక్టర్ జేవీ సుధీర్ కుమార్ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. 'వరల్డ్ ఎయిడ్స్ డే'ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఎన్‌ఎస్ ఎస్ అధికారిగా ఎయిడ్స్ నివారణకు సం బంధించి అవగాహన కలిగించినందుకుగాను పురస్కారం అందజేశారు. కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితాదేవి లు సుధీర్‌కుమార్‌ను అభినందించారు.



కోడిపోరు

పల్నాడు వీరారాధన ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కోడిపోరు రసవత్తరంగా సాగింది. మాచర్ల వైపు అలనాడు నాగమ్మ, బ్రహ్మనాయుడు తమ రాజ్యాలను పణంగా పెట్టి కోడిపోరులో తలపడిన సంఘటనలను గుర్తుచేస్తూ నిర్వహించిన కోడిపోరు ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. మాచర్ల కోడి చిట్టుమల్లు, గురజాల కోడి శివంగిడేగలు తలపడ్డాయి. అంతకుముందు, వీరాచారవంతుల గ్రామోత్సవం, బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద కత్తిసేవ జరిగాయి.



బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లును చేబూనిన మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

కారంపూడి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పల్నాడు వీరారాధన ఉత్సవాల్లో నాలుగో రోజు మంగళవారం కోడిపోరు రసవత్తరంగా సాగింది. తొలుత పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారును మేళతాళాలతో ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా కోడిపోరు ప్రదేశానికి తీసుకొచ్చారు. నాయకురాలు నాగమ్మ వేషంను యాదవ వీరాచార వంతుడు కట్టాడు. బ్రహ్మనాయుడుగా పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు కూర్చున్నారు. మాచర్ల వైపు బ్రహ్మనాయుడు తరపున శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు నిలబడ్డారు. గురజాల వైపు నాయకురాలు నాగమ్మ తరపున పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ నిలబడ్డారు. మాచర్ల కోడి చిట్టుమల్లును బ్రహ్మానందరెడ్డి, గురజాల కోడి శివంగిడేగను రాము చేతబట్టారు. అనంతరం కోళ్లను పందేనికి ఉసిగొల్పారు.

- వీరారాధన ఉత్సవాల్లో నాలుగో రోజు
- మాచర్ల కోడితో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి
- గురజాల కోడితో గుడివాడ ఎమ్మెల్యే రాము





పందెం పుంజులతో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, భాష్యం ప్రవీణ్



నాగమ్మ కుట్ర..

అనాడు మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకోవడానికి నాగమ్మ కుట్ర పన్ని కోడి పందేనికి బ్రహ్మనాయుడును ఉసిగొల్పుతుంది. జూద వ్యసనుడైన బ్రహ్మ నాయుడు ఈ పందేనికి సిద్ధమవుతాడు. తొలి, మలిపందెంలలో బ్రహ్మనాయుడు కోడి చిట్టి మల్లు గెలువగా, ముచ్చటగా మూడో పందెం వేద్దామని నాగమ్మ పట్టుబట్టింది. ఈ పందెంలో ఓడిన వారు పద్నాలుగేళ్ల రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం చేయాలని నిబంధన పెట్టింది. నాగమ్మ నాడు నల్గొండ నుంచి తెప్పించిన శివంగి డేగ ఈ పందెంలో చిట్టిమల్లు ధాటికి తట్టుకోలేకపోతోంది. అప్పటికే గంగవరం కట్టుబోతుల వారిని పిలిపించిన నాగమ్మ మంత్రాక్షితలు చిట్టుమల్లుపై చల్లమని ఆదేశిస్తోంది. బ్రహ్మనాయుడు చూపు కోడిపై ఉన్నంత వరకు మంత్రాక్షితలు పనిచేయవని కట్టుబోతుల వారు చెబుతారు. ఆయన చూపు మరల్చడానికి నాగమ్మ తన చీరపై కుంకుడు బురుజు పోసుకొని బహిష్టయినట్లు నాటకం ఆడుతుంది. దీక్షా పరుడైన బ్రహ్మనాయుడు బహిష్టయిన వారి మొహం చూడకూడదని మొహం తిప్పుకుంటాడు. కట్టుబోతుల వారు బ్రహ్మనాయుడు కోడి అయిన చిట్టిమల్లుపై మంత్రాక్షితలు చల్లుతారు. దీంతో, చిట్టిమల్లు నేలకొరుగుతుంది. నాగమ్మ కోడి గెలిచినట్లు ప్రకటిస్తారు. బ్రహ్మనాయుడు అరణ్యవాసానికి వెళ్లాలని నిర్ణయిస్తారు. ఈ పోరు తిలకించడానికి వచ్చిన ప్రజలు ఆసనాలుగా ఉపయోగించిన రాళ్లు ఇప్పటికీ రెంటచింతల మండలం పాలువాయి వద్ద గుట్టలుగా ఉన్నాయి.



కొణతాల ఊరేగింపు

వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతులు తమ పూర్వీకుల ఆయుధాలకు గంగధార మడుగులో స్నానమాచరింపజేసి అలంకరించి చెన్నకేశవ, అంకాళమ్మ ఆలయాల్లో తీర్థం స్వీకరించి గ్రామోత్సవం జరిపారు. బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద కత్తిసేవ చేశారు. పీఠాధిపతితో కోడిపోరు సంఘటనా స్థలానికి వీరాచారవంతులు తమ కొణతములతో వచ్చి నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో వీరాచార పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్‌కుమార్ అయ్యవారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, మండల మాజీ అధ్యక్షుడు బొల్నేడి శ్రీనివాసరావు, టీసీ సెల్ నేత గోరంట్ల నాగేశ్వరరావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతులు పాల్గొన్నారు.



ఊరేగింపుగా వస్తున్న పీఠాధిపతి తరుణ్‌చెన్నకేశవ అయ్యవారు

గుంటూరు రైల్వే డివిజన్‌లో నేటి నుంచి గుర్తింపు సంఘాల ఎన్నికలు

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ వ్యాప్తంగా బుధవారం నుంచి గుర్తింపు సంఘాల ఎన్నికలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నెల 4, 5, 6 తేదీల్లో రైల్వే శాఖ ఏర్పాటు చేసిన కార్యాలయాల్లో ఎన్నికలు జరుగుతాయి. సుమారు 4 వేల మందికి పైగా ఉద్యోగులు ఓటుహక్కుని వినియోగించుకోనున్నారు. కాగా ఈ మూడు రోజుల్లో ఆన్‌డ్యూటీలో ఉండే సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించారు. గుర్తింపు కోసం మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్‌లు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఇప్పటికే రెండు యూనియన్‌లకు చెందిన రాష్ట్ర, జాతీయ నేతలు గుంటూరుకు వచ్చి ప్రచారం కూడా నిర్వహించారు. ఎన్నికల్లో తమను గెలిపిస్తే ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక డిమాండ్‌లను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీలు గుప్పించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు ఏ యూనియన్ వైపు మొగ్గుచూపుతారో ఓట్ల లెక్కింపు జరిగే రోజున తేలి పోనుంది.

రేషన్ దందా..

రూ.32 కోట్లు



(5వ పేజీ తరువాయి)

ప్రజలు భావించారు. అయితే అప్పటి లాగానే బియ్యం నల్లబజారుకు తరలిపోతోంది. నాడు ప్రతిపక్షంలో విమర్శలు చేసిన నేతలు నోరు మెదపకపోవడం, కొన్ని దగ్గర్ల వారే రేషన్ మాఫియాకు అండగా ఉండటంపై విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులు పోటీ పడిన ప్రాంతాల్లో బియ్యానికి ఎక్కువ ధర లభిస్తున్నట్లు సమాచారం. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లో తనిఖీలు చేసి వందలాది క్వింటాళ్ల బియ్యం నిల్వలను గుర్తించారు. ఈ కేసులను అధికారులు నీరుగార్చారన్న విమర్శలున్నాయి. 6(ఏ) కేసులతో చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలున్నాయి. బియ్యం నిల్వలు స్వాధీనం చేసుకున్న మిల్లుల విద్యుత్ బిల్లులు.. ధాన్యం కొనుగోలు రికార్డులు పరిశీలిస్తే అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉన్నా ఈ దిశగా అధికారులు స్పందించలేదని విమర్శలున్నాయి. మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తించిన బియ్యం నిల్వల విషయంలోనే అధికారులు మొక్కుబడి చర్యలు తీసుకోవడంతో బ్లాక్ మార్కెట్‌కు అడ్డంకి లేకుండా పోయిందన్న వాదన ఉంది. నరసరావుపేట మండలం ములకలూరులో రెవెన్యూ అధికారులు ఓ డీలరు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఉండాల్సి నిల్వ కన్నా అధికంగా బియ్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ఇదేలా సాధ్యమని అధికారులు లోతుగా పరిశీలిస్తే బియ్యం నిల్వలు డీలర్ వద్దకు చేరిన వెంటనే కార్డుదారులకు నగదు బదిలీ చేసి వేలిముద్రలు తీసుకున్నట్లు తేలింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర పరిధిలోని నల్గొండ పోలీసులు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోగా వాటి మూలాలు బాపట్లలో ఉన్నాయనేది విచారణలో తేలింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఆరు నెలల వ్యవధిలోనే రేషన్ మాఫియా అక్రమార్కులపై బాపట్ల జిల్లాలో 48 వరకు 6ఏ కేసులు నమోదు చేశారు. అయితే ఇవన్నీ మొక్కుబడి కేసులు తప్పితే వీటివల్ల అక్రమార్కులు భయపడే పరిస్థితే లేదు. గత ప్రభుత్వంలో విజయకృష్ణన్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురిపై పీడీ యాక్టు ప్రతిపాదనలను ఎస్పీ కార్యాలయానికి పంపగా రాజకీయ ఒత్తిళ్లతో ఆ ప్రతిపాదనలకు సమాధి కట్టారు తప్పితే ఇప్పటికీ ఆచరణ దాల్చలేదు.

అధికారులపై ఒత్తిళ్లు.. దాడులు

బియ్యం అక్రమ వ్యాపారం, బియ్యం రీసైక్లింగ్ జరిగే మిల్లుల చిరునామాలతో సహా సమాచారం ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తున్నా కొందరు అధికారులు బియ్యం బ్లాక్ మార్కెట్‌పై స్పందించి తనఖీలు నిర్వహించినా చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. బ్లాక్ మార్కెట్ చేస్తోంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో అధికారులు మిన్నకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. మండలం, నియోజకవర్గం గంపగుత్తగా మాట్లాడుకుని నిర్ణీత మొత్తం కీలక నాయకుడికి చెల్లించేలా రేషన్ దందా నడుస్తోంది. అడపాదడపా దాడులకు వెళ్లిన అధికారులపై ఒత్తిళ్లు తెస్తుండగా మాట వినని వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. కొన్ని రోజుల క్రితం నిజాంపట్నం పరిధిలో బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారంతో అధికారులు తనిఖీలకు వెళ్లగా వారిని నిలువరించే సాహసానికి అధికారపార్టీ ద్వితీయశ్రేణి నేతాగణం చేసిందంటే రేషన్ దందా ఆగడాలు ఏ విధంగా శృతిమించాయో అర్థమవుతోంది. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఈ మాఫియాకు కర్త, కర్మ, క్రియ అంతా అమాత్యుల అనుచరగణమేనన్న విమర్శలున్నాయి. ఇక్కడ తనిఖీలకు వెళ్లిన అధికారులకు వాహనాలను అడ్డుపెట్టి గతంలో విచ్చలవిడితనం ప్రదర్శించారు. బాపట్లలో ప్రారంభంలో రేషన్ మాఫియా ఆగడాలను అరికట్టడంపై అధికారులకు స్వేచ్ఛ ఇచ్చినా తర్వాత ఇక్కడ కూడా తిలాపాపం తలా పిడికెడు అన్న చందానే తయారైంది. పర్చూరు నియోజకవర్గంలో రేషన్ దందా వైసీపీ హయాంలో ఓ వెలుగు వెలిగింది. గత ప్రభుత్వంలో ఈ ఒక్క నియోజకవర్గ పరిధిలోనే 200 వరకు 6ఏ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వేమూరు, చీరాలలో సైతం రేషన్ దందా వర్థిల్లుతూనే ఉంది.

గతంలో వైసీపీ.. ఇప్పుడు కూటమి..

వైసీపీ హయాంలో పెద్దఎత్తున బియ్యం బ్లాక్ జరిగింది. అదే వరవడిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అక్రమార్కులు కొనసాగిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు పూర్తిగా నిరోధిస్తుందని ప్రజలు భావించారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా బియ్యం బ్లాక్ మార్కెట్‌ను నిరోధించలేక పోవడంతో ప్రజల్లో పాలకులపై నమ్మకం సన్నగిల్లుతోంది. తెనాలికి చెందిన నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలసి కాకినాడ పోర్టులో తనిఖీలు నిర్వహించి వేలాది టన్నుల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముడుపులతో మౌనం..

బియ్యం అక్రమ వ్యాపారంలో నెల నెలా రూ.కోట్లల్లో ముడుపులు చేతులు మారుతున్నట్లు ఆరోపణలున్నాయి. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో రెండు మూడు నియోజకవర్గాలు మినహా అన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమార్కుల నుంచి ముడుపులు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ప్రచారం. ఒక చోట బియ్యం అక్రమ వ్యాపారం నిర్వహణకు నెలకు రూ.27 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి కొన్ని చోట్ల నెలకు రూ.20 లక్షల వరకు చేతులు మారుతున్నట్లు సమాచారం. కొన్ని శాఖల అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఒక శాఖలోని కొందరు అధికారులకు ఒక్కొక్క చోట నెలకు రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మరో శాఖకు సంబంధించి నెలకు ఒక్కొక్క చోట నెలకు రూ.50 వేల వరకు ఇస్తున్నారని ప్రచారం.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ని సీసీఐ కేంద్రాల్లో (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా)నిత్యం ఏదో ఒక సమస్య ఉంటూనే ఉంది. తాజాగా సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసిన పత్తి జిన్నింగ్ మిల్లుల్లో విత్తనాల నిల్వ లు పేరుకు పోవటం పెద్ద సమస్య గా పరిణమించింది. సీసీఐ జిన్నింగ్ ప్రక్రియ ఆరంభించిన తర్వాత చాలా మిల్లుల్లో విత్తనాలు అమ్మక పోవటం తో రోజు వారీ ఉత్పత్తి కార్యకలాపాలు స్తంభించి పోయాయి.దీని ప్రభావం వల్ల కొన్ని కేంద్రాల్లో కొనుగోలు కు తాత్కాలికం గా బ్రేక్ పడింది.

సీసీఐ కేంద్రాల్లో

విత్తనాల గోల

- మిళ్లుల్లో పేరుకుపోయిన 73100 క్వింటాళ్ల నిల్వలు
- జిన్నింగ్ ప్రక్రియకు తీవ్ర ఆటంకం
- ధర పెంచటంతో కొనుగోలుకు ముందుకు రాని వ్యాపారులు
- కాటన్ అసోసియేషన్ లేఖతో స్పందించిన సీఎండీ

గుంటూరు సిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా సీసీఐ కేంద్రాల్లో కొనుగోలు చేసిన పత్తిని వెంటనే జిన్నింగ్ చేస్తారు. ఈ పద్ధతిలో ప్రతి రోజు వచ్చిన దూదిని బేళ్లుగా మార్చి గోడౌన్ కు పంపుతారు. విత్తనాలను మాత్రం ఏ రోజుకి ఆ రోజు విక్రయిస్తారు. విత్తనాలు విక్రయించే ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. సీసీఐ చెప్పిన ధరకు ఆయిల్ మిల్లర్లు బిడ్లు వేసి కొనుగోలు చేస్తారు. ఈ సీజన్‌లో ఉమ్మడి జిల్లాలోని 30 కేంద్రాల్లో వచ్చిన విత్తనాలను అమ్మకానికి పెట్టారు. ధర అధికంగా ఉండటంతో మిల్లర్లు కొనుగోలు కు ముందుకు రాలేదు.డిసెంబరు 2 వరకు పత్తి విత్తనాలు క్వింటాల్ ధర రూ. 2950 గా ఉంచారు.

అక్కడ తక్కువ ధర..

వాస్తవానికి పత్తి ఎక్కువ దిగుబడికి అవకాశం ఉన్న తెలంగాణలో విత్తనాల నాణ్యత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. తేమ శాతం కూడా తక్కువగా ఉంటుంది. ఆంధ్రాలో ఆ పరిస్థితి లేదు. ఇక్కడి వాతావరణ పరిస్థితుల బట్టి విత్తనాలు తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. ఆ ఉద్దేశ్యం తోనే ఆంధ్రాలోని సీసీఐ కేంద్రాల్లోని పత్తి విత్తనాల ధరలు, తెలంగాణ కంటే తక్కువగా ఉండాలని ఏపీ కాటన్ అసోసియేషన్ ఈ ఏడాది జూలైలో హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో స్పష్టం చేసింది. ఆ సదస్సులో పాల్గొన్న సీసీఐ ఉన్నత అధికారులు అందుకు అంగీకరించినట్లు సమాచారం. కానీ సీజన్ ఆరంభం అయ్యాక మాత్రం అందుకు విరుద్ధంగా ధరలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆంధ్రాలో విత్తనాల ధరలు, తెలంగాణలో కంటే క్వింటాల్‌కు రూ. 100 వరకు తక్కువగా ఉండటంతో ఆయిల్ మిల్లర్లు అక్కడి నిల్వలు ఖాళీ చేశారు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలోని 30 సెంటర్లలో విత్తనాల నిల్వలు ఇబ్బడిముబ్బడిగా పేరుకుపోయాయి.




సీసీఐ కేంద్రాల్లో పేరుకుపోయిన పత్తి విత్తనాల నిల్వలు

ఒక్కో సెంటరులో వేల క్వింటాళ్లు..

సీజన్ ఆరంభం అయ్యాక ఇక్కడి విత్తనాల ధర క్వింటాల్ కు రూ. 2950 గా నిర్ణయించారు. దాంతో ప్రతి రోజు జిన్నింగ్ వల్ల వచ్చిన విత్తనాలు నిల్వ లు నిలిచిపోయాయి. ఒక్కొక్క సెంటర్ లో 5100 క్వింటాల్ల వరకు కూడా విత్తనాల నిల్వ లు ఉన్నాయి.ఉమ్మడి జిల్లాలోని అన్ని సెంటర్లలో 73100 క్వింటాళ్ల విత్తనాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మిల్లుల్లో ఖాళీ లేక జిన్నింగ్ కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కాటన్ అసోషియేషన్ నేతలు సీసీఐ సీఎండీకి మంగళవారం లేఖ రాశారు.దానిపై స్పందించిన సీఎండీ విత్తనాల ధరలను తగ్గించాలని అధికారులను ఆదేశించారు. పత్తి విత్తనాలు క్వింటాల్ ధర రూ . 2950 నుంచి తగ్గించి రూ. 2850 గా నిర్ణయించారు. ధర తగ్గగానే ఆయిల్ మిల్లర్లు విత్తనాలు కొనుగోలు ముందుకు వచ్చారు.సీసీఐ కి నగదు చెల్లింపు జరిగిన వెంటనే విత్తనాలు మిల్లుల నుండి బయటకు వెళ్లే అవకాశం ఉంది.

అమరావతికి నవకళ

(5వ పేజీ తరువాయి)



నాడు అమరావతి రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రదేశం (ఫైల్)

వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాకుల నిర్మాణానికి రూ.3,859.66 కోట్లు కేటాయించారు. రాజధాని గ్రామాలను జోన్లుగా విడదీసి వాటిని అభివృద్ధి చేయనున్నారు. జోన్- 1ఏ కింద నెక్కల్లులో 1390.1 ఎకరాలు, జోన్- 1బీ కింద నెక్కల్లు, శాఖమూరులో 760.27 కోట్లు, జోన్- 2ఏ కింద అనంతవరం, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు, తుళ్లూరులో 1,223.76 ఎకరాలు, జోన్- 2 బీ కింద అవే గ్రామాల్లోని మరో 862.8 ఎకరాలు, జోన్- 5బీ కింద అబ్బరాజుపాలెం, బోరుపాలెం, దొండపాడు, రాయపూడి గ్రామాల్లోని 1,788.42 ఎకరాలు, జోన్- 5డీ కింద అబ్బరాజుపాలెం, తుళ్లూరు, రాయపూడి గ్రామాల్లోని 1,488.81 ఎకరాలు, జోన్-6 కింద కొండమరాజుపాలెం, రాయపూడి గ్రామాల్లోని 981.72 ఎకరాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రధాన రహదారుల పనులకు రూ.2,498 కోట్లు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటేషన్ కాల్వ అభివృద్ధి, రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.1,585 కోట్లు కేటాయించారు. ఐదేళ్ల క్రితం ఆగిపోయిన రాజధాని పనులను ప్రారంభించడంతో పాటు రైతుల ప్లాట్ల అభివృద్ధికి దాదాపు 4వేల కోట్లు కేటాయించడంపై రాజధానివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాము కలలుగన్న రాజధాని అభివృద్ధి చెందడంతోపాటు, తమకు కేటాయించిన ప్లాట్లు తమకు దక్కబోతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు



చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణం వచ్చింది. చంద్రబాబు చొరవ, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో అమరావతికి మహర్దశ వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాజధాని పునర్నిర్మాణం చేపట్టిన చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- బత్తుల కోటేశ్వరరావు, ఉద్దండరాయునిపాలెం

భారీగా నిధుల కేటాయింపు



కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని పనులు మొదలు పెట్టారు. రైతుల ఆశలు, ఆకాంక్షలను గుర్తించి వారి ప్లాట్ల అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు కేటాయించారు. రైతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న ఔదార్యం మరిచిపోలేనిది. చంద్రబాబును రాజధాని రైతులు ఎప్పటికీ మరిచిపోరు. ఆయనకు రైతులంతా రుణపడి ఉంటారు. **- లంకా సుధాకర్, వెంకటపాలెం.**

ఉత్కంఠగా ఎడ్ల బండలాగుడు పోటీలు

- జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ ఎడ్లజత ప్రథమం
- నేడు సీనియర్స్ విభాగంలో పోటీలు



ప్రథమస్థానంలో నిలిచిన హైదరాబాద్ ఎడ్లజత

కారంపూడి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని స్థానికంగా మంగళవారం జూనియర్స్ విభాగంలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన రోహన్‌బాబు ఎడ్లజత నిర్ణీత సమయంలో పందెపు బండను 4503 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే రోహన్‌బాబుకే చెందిన మరో ఎడ్లజత 4430.05 అడుగులతో రెండో స్థానం, ప్రకాశం జిల్లా బురుజుపల్లెకు చెందిన అత్తోట శిరీషాచౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లజత 4400 అడుగులతో మూడో స్థానం, కర్ణాటక రాష్ట్రం పాల్కండొడ్డికి చెందిన ఖాజాహుస్సేన్ ఎడ్లజత 4200 అడుగులతో నాలుగోస్థానం, బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన శిరీషాచౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లజత 4000 అడుగులతో ఐదోస్థానం, గుంటూరు జిల్లా లింగాయపాలెంకు చెందిన యలం సాంబశివరావు ఎడ్లజత 3901 అడుగులతో ఆరోస్థానంలో నిలిచాయి. బుధవారం సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు వ్యాఖ్యాతలుగా సూరపునేని రాధాకృష్ణ, గూడ శ్రీనివాసరావులు వ్యవహరించారు.

8న విద్యార్థులకు భక్తి పాటల పోటీలు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని సంపత్‌నగర్ శ్రీరామనామ క్షేత్రంలో ఈ నెల 8న పాఠశాల స్థాయి విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శులు ఆర్‌వీ లీలాసుందరి, మస్తాన్‌రావులు ఒక ప్రకటనలో తెలిపారు.

పశ్చిమడెల్టాకాల్వకు

1902 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకాల్వకు 1902 క్యూసెక్కుల సాగునీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉంది. కాగా దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి రేపల్లె కాల్వకు 150 క్యూసెక్కులు, తూర్పు కాల్వకు 42 , పశ్చిమ కాల్వకు 80, నిజాంపట్నం కాల్వకు 278 , కొమ్మమూరుకాల్వకు 1293 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

226 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, డిసెంబరు 3: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 226 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 11,250, గరిష్ఠ ధర రూ.11,700, మోడల్ ధర రూ.11,400 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.11,250, గరిష్ఠ ధరరూ.11,525, మోడల్ ధర రూ.11,525 పలికాయి.

జాతీయస్థాయి కరాటే పోటీలకు

'అరవింద' విద్యార్థిని..


విద్యార్థిని వసుధ

తాడేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే అండర్ 17 పోటీల్లో కుంచనపల్లి అరవింద హైస్కూల్ సీబీఎస్ఈలో 7వ తరగతి చదువుతున్న కొండవీటి వసుధ అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 9 నుంచి 15 వరకు ఢిల్లీలో జరిగే పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటున్న వసుధను మంగళవారం అరవింద స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమం లో అకడమిక్ ఇన్‌చార్జి రజియా సుల్తానా, కరాటే టీచర్ మహేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు వసుధను అభినందించారు.

పశువుల కొష్టం దగ్ధం.. దూడ మృతి

ఫిరంగిపురం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొనుగుపాడు గ్రామంలో సోమవారం రాత్రి ఉయ్యాల వెంకటేశ్వర్లుకు చెందిన పశువుల కొష్టం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో కొష్టంలో ఉన్న దూడ మృతి చెందగా గేదెకు స్వల్పంగా గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దారు ప్రసాద రావు తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. చికిత్స నిమిత్తం గేదెను నుదురుపాడు పశు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కర్లపూడి రాఘవ రావు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిలువూరులో హైస్కూలు ఏర్పాటు చేయాలి

- ఎమ్మార్పీఎస్ ఏపీ లీగల్ సెల్ కన్వీనర్ నాగరాజు

మంగళగిరి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చిలువూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ ఏపీ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళగిరి ఐబీఎన్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2023లో ప్రభుత్వం జిల్లా పరిషత్ హైస్కూల్ కోసం స్థల పరిశీలన చేసినా ఫలితం లేద న్నారు. హైస్కూల్ లేకపోవడంతో చిలువూరు, తుమ్మ పూడి గ్రామాల్లోని సుమారు 600 మంది పేద విద్యార్థులు అనేక వ్యయ ప్రయాసలకోర్చి కిక్కిరిసిన ఆటోల్లో దూరం ప్రయాణించి చదువుకోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. చిలువూరు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వెంటనే ఏర్పాటు చేయాలని, అప్పటివరకు చిలువూరు గ్రామంలోనే ఏదైనా ప్రభుత్వ భవనంలో తరగతులు నిర్వహించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశం అభ్యాస ఫౌండేషన్ ఛైర్మన్ చిలువూరి ప్రసాద్, నవీన్, కుక్కమళ్ల శేఖర్, చిలువూరి ఉదయ్‌దాస్, కొండూరు అనిల్ పాల్గొన్నారు.

ప్రతి ఖాతాదారుడు

పరిశ్రామాధిపతి కావాలి

గుంటూరు సిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఎడ ల నమ్మకంగా ఉండి పెద్ద మొత్తంలో సబ్సిడీ లోను తీసుకొని పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదగా లన్నది భారతీయ రిజర్వు బ్యాంకు ఉద్దేశమని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రత్న మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గుంటూరు పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ మీటింగ్ హాలులో భారతీయ రిజర్వు బ్యాంకు సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అందరూ సేవా దృక్పథం కలిగి ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష లాంటి ఇన్సూరెన్స్‌లను ప్రజలు తెలుసుకొనే విధం గా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలు, బ్యాంకులో జరిగే మోసాలపై అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడు తూ ప్రతి ఖాతాదారుడు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, రిజర్వు బ్యాంకు సేవలు మారు మూల గ్రామాల్లోని అందరికీ చేరాలని అన్నారు.

ప్రోత్సహిస్తే అద్భుతాలు చేస్తారు

- ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో వక్తలు
- వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహణ
- భవిత విద్యాకేంద్రాల్లో క్రీడా పోటీలు..


దుగ్గిరాల దివ్యాంగులకు బహుమతులను అందిస్తున్న ఎంఈవోలు



కాకుమానులో బహుమతులను అందచేస్తున్న ఎంఈవో, సర్పంచ్

దుగ్గిరాల, డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ప్రోత్సాహం అందిస్తే అద్భుత విజయాలను సాధిస్తారని మండల విద్యాధికారులు కాజ శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణలు తెలిపారు. మంగళవారం మండలం కేంద్రం దుగ్గిరాలలోని వీబీఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులుసైతం గుర్తింపు పొందే విధంగా అన్నిరంగాల్లోనూ రాణిస్తు న్నారన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రోత్సాహం అదిస్తోందన్నారు. తొలుత దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గౌసియాబేగం, ఐఈడీఈఎస్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జ్యోతి, సరస్వతి, సారాగ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

కాకుమాను (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించడానికి ప్రభుత్వాలు, ప్రజలు ప్రోత్సహించాలని మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్. కెన్నడీ అన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద ఉన్న భవిత విద్యా కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో కెన్నడీ మాట్లాడుతూ దివ్యాంగులలో విశేష ప్రతిభ ఉంటుందన్నారు. దివ్యాంగులకు మెరుగైన చికిత్సతో పాటు పౌష్టికాహారం, వ్యాయామం కూడా చేయించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులదేనన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో -2 విజయ్ భాస్కర్, ఐటీడీఎస్ఎస్ రమాదేవి, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యం, సర్పంచ్ శివకుమారి, బోడపాటి ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పూర్తి సహకారం

- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు వెల్లడి


సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య గంగాధరరావు

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉంటాయని అందులో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కే గంగాధరరావు వెల్లడించారు. మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతుల కార్యవర్గసమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పేరుందిన నిక్ కాళ్లు, చేతులు లేకపోయినా ప్రపంచంలో గొప్ప మోటివేషనల్ స్పీకర్‌గా నిలిచారన్నారు. అలాగే సుధా చంద్రన్, రవీంద్రజైన్ వంటి వారు ఎంతోమంది దివ్యాంగుల ప్రత్యేకతను చూపారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు లోపాలు ఉండొచ్చుకానీ వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమిస్తారన్నారు. దివ్యాంగులకు దివంగత మాజీ సీఎం ఎన్టీ రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దివ్యాంగులకు వర్సిటీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పూదోట ఆంటోనీ సునీల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు 2016 చట్టం అమలు చేసినట్లయితే ఆర్థికంగా, సామాజికంగా తమకు రావలసిన హక్కులు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కే. రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ ఎన్.రవికుమార్, మాజీ లైబ్రరీయన్ డాక్టర్ కోడెల వెంకటరావు, ఆచార్య సురేష్ కుమార్, వికాస కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు, కృష్ణ చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య, వర్సిటీ ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



ప్రసంగిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతు సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. భూమి లేని రైతులు, రైతు కూలీల సమస్యలపై మంగళవారం రైతు సదస్సు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కామర్స్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా మేమంతా ఉంటామని, రైతుల, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఈ సదస్సుకు ఆచార్య ఆర్. శివరామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. సదస్సులు సామజిక సమరసత - జాతీయ అధ్యక్షులు శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పూర్వం రైతులు అనేకరకాల పంటలు పండించి వస్తు మార్పిడి పద్ధతి ద్వారా పంపిణీ చేసుకునేవారని, ప్రస్తుత రోజులలో ఆహార ధాన్యాల సాగుకంటే, వాణిజ్య పంటల వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రైతులు కూలీల మీద, విత్తన కంపెనీల మీద, ఎరువుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అలా కాకుండా రైతులే స్వయంగా విత్తనాలు ఎరువులను తయారు చేసుకొని, వ్యవసాయ అధికారులతో సంప్రదించి, ప్రకృతి వ్యవసాయంతో వాతావరణానికి తగిన పంటలను ఎంపిక చేసుకుంటే రైతుల జీవితాలు మెరుగుపడతాయని సూచించారు. శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి వ్యవసాయం లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరకు విక్రయించేలా చర్యలు చేపడితే దళారీ వ్యవస్థను రూపుమాపవచ్చు అని తెలియజేశారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఈ అంశాలపై మరింతగా పరిశోధనలు చేసి వ్యవసాయ, వ్యవసాయాధారిత రంగాలకు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ట్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, ఆచార్య అశోక్‌కుమార్, పలు జిల్లాల నుంచి రైతులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం


కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మౌలానా ముస్తాక్ అహ్మద్

మంగళగిరి సిటీ,డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మంగళ గిరి పట్టణంలోని అన్వరీ ఇస్లామిక్ కేంద్రాన్ని ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మంగళవారం సందర్శించారు. ఆయేషా సిద్ధిఖా మదర్‌సాలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. అన్వరీ ఇస్లామిక్ సెంటరులో హునర్ అకాడమీ ద్వారా మహిళల కోసం నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. స్కిల్ డెవలప్‌మెంట్, విద్యాభివృద్ధికి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినం దనీయమని, మహిళల ఆర్థికాభ్యున్నతికి ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్వరీ ఇస్లామిక్ సెంటర్ నిర్వాహకులు సిలార్, షబ్బీర్, ఖదీర్, సందాని, రఫీ, అబ్దుర్రహీం, మదర్‌సా ప్రిన్సిపాల్ అబ్దుల్ అలీం జామాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళికా లక్ష్యాలు అధిగమించాలి : కలెక్టర్



వివిధ శాఖల జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ శాఖలకు 200 రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి పురోగతిపై శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ని డిసెంబరు రెండో వారంలో నిర్వహించనున్నారని, యాక్షన్ ప్లాన్‌లో శాఖల వారీగా నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులు వేగవంతం చేసి పనుల పురోగతిపై అప్‌డేట్ నివేదిక అందించాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పొలాలకు మంజూరు చేసిన డ్రిప్, స్ప్రింకర్లు ఏర్పాటు, మన బడి - మన భవిష్యత్ పనులు పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో మరమ్మతులకు జిల్లా మినరల్ నిధులు వినియోగాన్ని పరిశీలించాలన్నారు. శ్రీ శంకరన్ నాలెడ్జి సెంటరు పనులు పూర్తి చేయాలన్నారు. పశుసంవర్థక శాఖ, మెప్మా, డీఆర్డీఏ, విభిన్న ప్రతిభావంతులు, ఉద్యాన శాఖ, పరిశ్రమల శాఖ, ఉపాధి హామీ పథకం, ఏపీఐఐసీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐసీడీఎస్, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, విద్యుత్, కార్మికశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్, వైద్యారోగ్య శాఖలలోని కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఓ శేషశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవసరాల కోసమే ఉచిత ఇసుక..

అమ్ముకోవటానికి కాదు

తుళ్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి)అవసరాల కోసమే ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తుళ్లూరు తహసీల్దారు జీ.సుజాత మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గృహ నిర్మాణాల కోసం ఎంత అవసరమో గ్రామ సచివాలయంలో తెలిపి ఉచితంగా ఇసుకను తెచ్చుకోవచ్చని, అది కూడా ఇసుక రీచ్ సమీప గ్రామాల వారికి మాత్రమే అవకాశమన్నారు. ఎలా పడితే అలా ఇసుకను తరలిస్తుండటంతో రాయపూడి, లింగాయపాలెం ఇసుక రీచ్‌ల వద్ద వాహనాలు వెళ్లకుండా మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కందకాలు తవ్వించారు. ట్రాక్టర్ల యజయానులు, ఇసుక లోడు చేసే వారితో ఆమె మాట్లాడారు. ఉచిత ఇసక విధానం పక్కదారి పట్టటంతో తగిన చర్యలు తీసుకొని సక్రమంగా అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.


పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో

పంటబీమా చేయించుకోవాలి

దుగ్గిరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులు రబీలో వేస్తున్న రెండోపంటకు ప్రధానమంత్రి ఫసల్ యోజన్ కింద బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పీ. శిరీష రైతులకు సూచించారు. మండల గ్రామం చింతలపూడిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న, జొన్న, పెసర పంటల సాగు చేస్తున్న రైతులు మొక్కజొన్నకు ఎకరానికి రూ.114, పెసరకు రూ.45, జొన్నకు రూ.48 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమీపంలోని రైతుసేవా కేంద్రం వద్దకు ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకం లేదా భూమి రికార్డుకు సంబంధించి పత్రాలను తీసుకువెళ్లి బీమాప్రక్రియ పూర్తి చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఈవో రమేష్, వీఏఏలు, పలువురు రైతులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కాట్రగడ్డ మధు, కోటయ్య తదితరులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తాడేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన బురుదగుంట నాగరాజు అనారోగ్యానికి గురై వైద్యసేవల అనంతరం సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా రూ.1,06,524 మంజూరైంది. మంగళవారం వడ్డేశ్వరంలో నాగరాజు కుటుంబసభ్యుల సమక్షంలో మంత్రి లోకేశ్ పంపిన సీఎంఆర్ఎఫ్ చెక్కును టీడీపీ సీనియర్ నేత కాట్రగడ్డ మధుసూదనరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఈపూరికోటయ్య, నేతలు తదితరులు నాగరాజుకు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి లోకేశ్‌కు నాగరాజు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నంబూరులో ఇస్తేమాకి

సకల సదుపాయాలు

- ఎమ్మెల్యే నసీర్, కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జనవరి 11, 12, 13 తేదీల్లో నంబూరులో జరగబోయే ఇస్తేమాకి ప్రభుత్వం తరుపున సకల సదుపాయాలు కల్పిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తబ్లిక్ మరకస్ గుంటూరు ఛారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్టు సభ్యులతో కలిసి కలెక్టర్ అధ్యక్షతన ఎమ్మెల్యే నసీర్ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తబ్లిక్ జమాత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇస్తేమా నిర్వహణకు ముఖ్యంగా క్లీనింగ్, శానిటరీ కోసం మున్సిపల్ సిబ్బందిని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పోలీస్ సిబ్బందిని సమకూర్చాలన్నారు. వాటిని పర్యవేక్షించేందుకు ఆర్డీవోతో కూడిన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించాలన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, వారికి ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు.

నిబంధనలకు విరుద్ధంగా

వీవోఏ నియామకం

- వైసీపీ హయాంలో ఏకపక్షంగా అధికారులు
- గ్రూపుల రచ్చకు నాడు అధికారులు చేసిన తప్పులే కారణం

ప్రత్తిపాడు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు చేసిన తప్పులే ఇప్పుడు గొట్టిపాడు డ్వాక్రా సంఘాల రచ్చకు కారణంగా కనిపిస్తుంది. కొంత కాలంగా ప్రత్తిపాడు మండలం గొట్టిపాడులో రాధాకృష్ణ గ్రామైఖ్య సంఘం వీవోఏతో పాటు శ్రీఆంజనేయ గ్రామైఖ్య సంఘం వీవోఏ విషయాలలో రచ్చ జరుగుతుంది. ఈ రచ్చకు కారణం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి అప్పటి అధికారులు చేసిన తప్పుల కారణంగా ఇప్పుడు గ్రూపుల మధ్య విభేదాలకు దారి తీసింది. శ్రీఆంజనేయ గ్రామైఖ్య సంఘానికి అనురాధ వీవోగా గతంలో ఉండేది. అయితే ఆమెపై పలు ఆరోపణలు రావడంతో పూర్తి ఆధారాలతో గతంలో ఆమెను ఉద్యోగం నుండి తొలగించారు. అయితే అప్పటి వైసీపీ పెద్దల ప్రమేయంతో అధికారులు ఆమె పేరును ఆన్‌లైన్ నుండి తొలగించలేదు. కేవలం జీతాన్ని మాత్రమే ఆపివేశారు. కానీ గ్రూపులకు సంబంధించి పూర్తి లావాదేవీలు మొత్తం అనురాధనే చూసేది. కారణం గతంలో ఆమె వైసీపీ తరుపున ఎంపీటీసీగా పోటీ చేశారు. వైసీపీకి చెందిన వ్యక్తి కావడంతో ఆ గ్రామంలో క్రియాశీల పాత్ర పోషించేవారు. ఆ కారణంతో అప్పటి పెద్దల సూచనలో, మరేమిటో కానీ ఆనాటి అధికారులు ఆన్‌లైన్‌లో పేరును తొలగించకుండా పరోక్షంగా ఆమె చేతనే వీవోఏ విధులు నిర్వహింపజేశారు. అయితే గత ఎన్నికల సమయంలో అనురాధ తెలుగుదేశం పార్టీకి సపోర్టు చేశారు. అలాగే ప్రస్తుతం వివాస్పదంగా ఉన్న రాధాకృష్ణ గ్రామైఖ్య సంఘం వీవోఏ శ్రీకాంతం నియామకం మూడేళ్ల క్రితం నిబంధనలకు విరుద్ధంగా జరిగింది. వీవోఏగా విధులు నిర్వహించాలంటే తప్పకుండా ఆ గ్రామైఖ్య సంఘంలో సభ్యురాలిగా ఉండాలి. కాని వేరే గ్రామైఖ్య సంఘంలో ఉన్న ఈమెను ఆనాటి వైసీపీ పెద్దలు చెప్పడం వలనో... లేక మరే ఇతర కారణమో కాని అప్పటి ఏపీఎం సురేష్ కుమార్ ఈ గ్రామైఖ్య సంఘానికి వీవోఏగా నియమించారు. అయితే ఇటీవల ఆమెపై వచ్చిన అవినీతి ఆరోపణల కారణంగా గ్రూపు సభ్యుల తీర్మాణంతో ఆమెను తీసివేసినట్టు అధికారులు తెలియజేస్తున్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో మండల సమాఖ్యకు సంబంధించి ఎనిమిది లక్షల రూపాయలకు సంబంధించి చెక్కులను సీసీ దొంగించి డబ్బులు డ్రా చేసుకుని పరారయ్యాడు. కాని ఈ విషయంలో అప్పటి అధికారులు నోరు మెదపని పరిస్థితులు ఏర్పడ్డాయి. కొంత మేర డబ్బును ఆ సీసీ నుండి రికవరీ చేసినప్పటికీ ఇంకా పెద్ద మొత్తంలో డబ్బులు రికవరీ కాకపోగా, కేసు మాత్రం నమోదు కాలేదు. నాటి అధికారులు చేసిన తప్పులే డ్వాక్రా సంఘాల మధ్య గొడవలకు కారణంగా తెలుస్తుంది. దీనిపై జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయాల్సిన అవసరం ఉంది.


స్కానర్ల పనితీరును పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం

పారిశుధ్య పనుల పరిశీలన

మంగళగిరి సిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మంగళవారం ఎంటీఎంసీ పరిధిలో పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ తీరు, ఇంటింటికీ చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. మంగళగిరి కొత్తపేటలో ఆర్డీఎంఎస్ స్కానర్ల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం కొలనుకొండ వద్ద డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలుడు మృతి

- ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం..

తుళ్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోత) మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందన బాలుడు చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. తుళ్లూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 21న శానం కిరణ్ కుమార్ (11) ఇంటిలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఫ్యాన్‌కి వేలాడుతున్న కిరణ్‌కుమార్‌ను పక్కటి బాలుడు కిటికీలోని నుంచి సమీపంలో ఉన్నవారికి చెప్పటంతో వారు తలుపులు పగలగొట్టి బాలుడిని కిందికి దించారు. అనంతరం ఊపిరి ఉండగానే వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 13 రోజులు మృత్యువుతో పోరాడిన బాలుడు కిరణ్ కుమార్ చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. బాలుడి తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తుంటారు. వీరికి ఇద్దరు కుమారులు కాగా, కిరణ్ కుమార్ పెద్దవాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తల్లిదండ్రులు కూడా మందలించిన దాఖలు లేవని తమ దర్యాప్తులో వెల్లడైందని, బాలుడు అనంతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో 7వ తరగతి చదువుతుడని తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వరావు తెలిపారు. ఏఎస్ఐ ప్రభుదాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి మంగళవారం పోస్టు మార్టం నిర్వహించారు.




ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోయ సుబ్బారావు దంపతులు

అఖండ దీపారాధనతో ప్రారంభమైన

సప్తాహ మహోత్సవాలు

వట్టిచెరుకూరు, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): మండలం లోని ఇంజనంపాడు గ్రామంలోని కోదండ రామ స్వామి దేవాలయ 60వ సప్తాహ మహోత్సవాలు సోమవారం రాత్రి స్వామివార్ల ఊరేగింపుతో ప్రారంభం కాగా మంగళవారం ఉదయం దేవాలయంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద కిట్స్ కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు దంపతులు అఖండ దీపారాధన చేసి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా వారి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సప్తాహ మహోత్సవాల సందర్భంగా ఆలయం, ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక పందిళ్ళతో అలంకరించగా దేవాలయ ప్రాంగణం నుంచి గ్రామంలోని ప్రధాన రహదారి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు విద్యుత్‌దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే ప్రధాన రహదారి వద్ద సీతారామ స్వాముల చిత్రపటాలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

8న జిల్లా స్థాయి పాటల పోటీలు

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 8న గుంటూరులో జిల్లా స్థాయి పాటల పోటీలు ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు తెలిపారు, స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ గుంటూరు సీపీఐ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించే పోటీలకు జిల్లాలోని కవులు, కళాకారులు, రచయితలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు.

భర్త వేధింపులపై భార్య ఫిర్యాదు

తెనాలి క్రైం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తన భర్త ప్రతిరోజు శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని చినరావూరుకు చెందిన షేక్ రిజ్వానా వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. చినరావూరు తోటకు చెందిన షేక్ రిజ్వానా భర్త నాగూర్‌భాషా తాపీపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తనను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

జగనన్న కాలనీల్లో పేదల కన్నీళ్లు..



అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు లేక పిచ్చిమొక్కలతో నిండిఉన్న కాలనీ

- అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు లేక అవస్థలు
- నాణ్యతలేకుండా నిర్మించిన కాంట్రాక్టర్లు
- తాగునీటికి కూడా తప్పని తిప్పలు
- వర్షం కురిస్తే చెరువులను తలపిస్తాయి
- కష్టాలు తీర్చాలంటూ నివాసితుల వేడుకోలు

'మాట ఇస్తే తప్పనన్నారు.. ఇల్లు కాదు కాలనీలే నిర్మిస్తానన్నారు. పేదలంటే అమితమైన ప్రేమ అంటూనే గ్రామాల శివారు పంట భూములను కొని ప్లాట్లుగా మార్చి వాటికి జగనన్న కాలనీలంటూ పేర్లు పెట్టారు. పార్కులు, ఆస్పత్రులు, పాఠశాలలు.. ఇలా అన్నింటిని గ్రాఫిక్స్ మాదిరి పేదల కళ్లముందు అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు చూపారు. ఇంటి నమూనాలను చూపి ఇవే మీకు కట్టించే ఇళ్లంటూ గొప్పలు పలికారు. చివరకు ఇళ్లు కాదుకదా.. ఆయా కాలనీల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా పేదలను ఉసూరుమనిపించారు. ఇది గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన 'జగనన్న కాలనీల' దుస్థితి !



కాంట్రాక్టర్ చేసిన పనుల్లో నాణ్యతాలోపంతో ఊడిపోతున్న కట్టుబడి రాళ్లు

తెనాలి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెనాలి - గుంటూరు రోడ్డులోని అంగలకుదురు సెంటర్ నుంచి రైల్వే గేట్లు దాటుకుని దాదాపుగా కిలోమీటరు మేర వెళితే పంట పొలాల్లో జగనన్న కాలనీ నివాసాలు కనిపిస్తూ ఉంటాయి. ఆ కాలనీకి రోడ్డు సౌకర్యం లేదు. ఇక్కడ సుమారుగా 400 మందికి నివేశన స్థలాలు ఇచ్చారు. 100మంది లబ్ధిదారులు ఒక్కో ఇంటికి రూ.10లక్షల నుంచి రూ.15లక్షల వరకూ ఖర్చు చేసి గృహాలు నిర్మించుకున్నారు. మిగిలిన కొన్ని ఇళ్ల కాంట్రాక్టర్ల సాయంతో నిర్మాణాల్లో ఉండగా అవి నాసిరకం మెటీరియల్‌తో కట్టుబడి చేశారంటూ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు ఆ ప్రాంతంలో ఉండలేక స్థలాలను వదిలేసి వెళ్లడంతో అందులో పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడివిగా దర్శనమిస్తున్నాయి. ఇక్కడ కనీసంగా తాగునీరు కూడా లేకపోవడంతో నివాసితులు మినరల్ వాటర్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో జల్‌జీవన్ మిషన్‌తో తాగునీటి పైపులైన్లు, కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు భారీఫ్లెక్సీ ఏర్పాటుచేశారు. క్షేత్రస్థాయిలో ప్లాట్లకు వాటర్ పైపులైన్లు ఏర్పాటు చేసి కొన్నింటికి కుళాయిలు బిగించగా మరికొన్నింటిని వదిలేశారు. ఏర్పాటుచేసిన కుళాయిల్లో చుక్కనీరు కూడా రాకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇక కాలనీలకు ప్రధానంగా అంతర్గత రోడ్డుమార్గం, డ్రెయిన్లు లేకపోవడంతో ఇంటి అవసరాలకు వినియోగించిన మురుగునీరు కాలనీల్లోనే నిలిచిపోయే పరిస్థితి. విషపురుగుల సంచారం ఆ ప్రాంత వాసులను మరింత భయాందోళనకు గురిచేస్తోంది. ఇక అక్కడ ఉండే వృద్ధులు చిన్నారులకు అనారోగ్య సమస్యలు వస్తే ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సి వస్తోంది. అత్యవసరమైతే 8కిలోమీటర్లు ఉన్న తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు ప్రైవేటు, ఇతర వాహనాలతో తలించాల్సిందే. అంగన్‌వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు పంపాలన్నా బయటకు ద్విచక్రవాహనాలపై తీసుకువెళ్లి తీసుకువచ్చే పరిస్థితి. అద్దెబాధలు తప్పుతాయని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మాట ఇచ్చారని, నమ్మి స్తోమతకు మించి అప్పులు చేసి ఇల్లు కట్టుకొని అవస్థలపాలవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కాలనీలో సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరిస్తే తామంతా రుణపడి ఉంటామని వేడుకుంటున్నారు.

ఇంటి నిర్మాణ పనుల్లో నాణ్యత లేదు: ఉపసర్పంచ్ నాగభూషణం

కాలనీల్లో కాంట్రాక్టర్లతో కట్టించిన ఇల్లు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించలేదు. ఇంటి గోడల రాళ్లను తంతే ఊడిపోయేలా ఉన్నాయి. అటువంటి గృహాల్లో పేదలు ఉండే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ఆ కాంట్రాక్టర్లను రద్దు చేసి జరిగిన నష్టాన్ని వారితోనే భర్తీచేయించి పేదలకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వర్షం వస్తే కాలు బయట పెట్టలేము: శ్రీలక్ష్మి



వర్షం కురిస్తే కాలు బయట పెట్టే పరిస్థితి లేదు. సుమారు రూ.15లక్షలతో ఇల్లు నిర్మించుకున్నాం. కనీస సదుపాయాలు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం తమ పరిస్థితిని అర్థం చేసుకుని మౌలిక వసుతులు కల్పించాలి.

పాములు ఎక్కువగా ఉంటున్నాయి: శ్రీప్రియ



కాలనీ చుట్టూ పొలాలు ఉండటంతో వర్షం సమయంలో ఇళ్ల వద్దకు మోకాళ్ల లోతుకి పైగా వర్షపునీరు వస్తోంది. ఆ నీటితో పాటు పాములు, విష పురుగులు వస్తున్నాయి. అపరిశుభ్రమైన వాతావరణంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.

గ్రామస్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

● పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హనీఫ్

తెనాలిరూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రూరల్ గ్రామాల్లోని పీహెచ్‌సీ పరిధిలో పనిచేసే ఆషా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సంగంజాగర్లమూడి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షేక్ హనీఫ్ చెప్పారు. మంగళవారం మండలంలోని సంగంజాగర్లమూడి పీహెచ్‌సీలో ఏఎన్ఎం, ఆషాలు, ఆరోగ్య కార్యకర్తలతో డాక్టర్ హనీఫ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాల కారణంగా గ్రామంలో ప్రజలకు జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వార్డుల వారీగా ప్రజల వద్దకు వెళ్లి అనారోగ్య సమస్యలపై విచారించి అవసరమైన వారికి వైద్యుల సలహామేరకు మందులు అందించాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యసూత్రాలైన కాచి చల్లార్చిన నీరు తాగడం, వేడి వేడి ఆహారం తీసుకోవడం, ఆకుకూరలు, తాజా పండ్లు తినేలా వారికి సూచనలు చేసి అప్రమత్తం చేయాలన్నారు. వ్యాధిబారిన పడిన వారికి నయం అయ్యేంత వరకూ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీలు, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐతానగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు

తెనాలి రూరల్, డిసెంబరు 03(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఐతానగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకటపూర్ణచంద్, రైతు సంఘం నాయకులు ఈదర పూర్ణచంద్, నాయకులు ఈదర రాజమళ్లు, వసంతం అశోక్, కన్నెగంటి శివ, కన్నయ్య, గౌతమ్ తదితరులు పాల్గొని పలువురు కార్యకర్తలతో సభ్యత్వం నమోదు చేశారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

8న జిల్లా స్థాయి పాటల పోటీలు

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 8న గుంటూరులో జిల్లా స్థాయి పాటల పోటీలు ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తునట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ గుంటూరు సీపీఐ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించే పోటీలకు జిల్లాలోని కవులు, కళాకారులు, రచయితలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గంట రాజేంద్ర కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయ దినోత్సవం

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: న్యాయవాదులు న్యాయాన్ని పరిరక్షించాలని లయన్స్ స్వర్ణపురి మహిళా క్లబ్ అధ్యక్షురాలు మన్నవ అనసూయదేవి అన్నారు. లయన్స్ స్వర్ణపురి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ దినోత్సవం నిర్వహించారు. న్యాయవాది గండు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పి శేషకుమారి, పరాశరం రంగవల్లి, జి కృష్ణ కుమారి, ఎం అమరేశ్వరి, బి నాగమంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందించాలి

● డాక్టర్ శ్రావణ్‌బాబు

కొల్లిపర, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిరంతరం ప్రజలకు వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, ఆరోగ్య సిబ్బందిపై ఉందని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించడం లేదని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో డీఎంహెచ్‌వో ఆదేశాలమేరకు ఆయన తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సంబంధించిన రికార్డులను, మందులను పరిశీలించారు. 24గంటలు హాస్పటల్‌లో ఉండవలసిన సిబ్బంది ఎందుకు ఉండటంలేదని ప్రశ్నించారు. అనంతరం గ్రామస్థులను పిలిపించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, వైద్యాధికారి ప్రియాంక, వైద్యాధికారులు పాల్గొన్నారు.

రక్త నమూనాల సేకరణ

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫైలేరియా వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెనాలి డివిజన్ అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి అన్నారు. స్థానిక బీసీ కాలనీలో మంగళవారం ఫైలేరియా వ్యాధి నిర్ధారణకై రక్తపూతల సేకరణ కార్యక్రమాన్ని మలేరియా సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకరెడ్డి పాల్గొని ఇంటింటికి రక్తపూతల సేకరణను నిర్వహించి ప్రజలకు బోదవ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందే బాలచంద్రమౌళి, హెల్త్ అసిస్టెంట్ రత్నకరరావు, బాషీద్, ఏఎన్ఎం కొండమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నంబూరులో జరిగే ఇస్తేమాకి సకల సదుపాయాలు



ట్రస్టు సభ్యులతో సమావేశమైన కలెక్టర్ నాగలక్ష్మి, తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

● కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జనవరి 11, 12, 13 తేదీల్లో నంబూరులో జరగబోయే ఇస్తేమాకి ప్రభుత్వం తరుపున సకల సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ నాగలక్ష్మి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తబ్లిక్ మరకస్ గుంటూరు చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్టు సభ్యులతో కలిసి కలెక్టర్ అధ్యక్షతన ఎమ్మెల్యే నసీర్ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తబ్లిక్ జమాత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇస్తేమా నిర్వహణకు ముఖ్యంగా క్లీనింగ్, శానిటరీ కోసం మున్సిపల్ సిబ్బందిని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పోలీస్ సిబ్బందిని సమకూర్చాలన్నారు. వాటిని పర్యవేక్షించేందుకు ఆర్డీవోతో కూడిన కమిటీ త్వరలోనే ఏర్పాటుచేసి సమీక్ష నిర్వహించాలన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, వారికి ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అబ్దుల్ సలాం, ఖాసిం ఖాన్, ఇబ్రహీం, మహమ్మద్ ఉమర్, ఫారూఖ్, అహ్మద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

స్వధార్‌హోమ్‌లో ఆశ్రయులకు చేయూత అందిస్తాం

తహసీల్దార్ గోపాలకృష్ణ



స్వధార్‌హోమ్‌లో ఆశ్రయుల యోగక్షేమాలు విచారిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగలకుదురు జేఎంజే స్వధార్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తహసీల్దార్ గోపాలకృష్ణ చెప్పారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగరాజు స్వధార్ హోమ్‌లో ఆశ్రయులకు ప్రభుత్వం ద్వారా చేయూత నందించాలని గోపాలకృష్ణకు వినతి పత్రం అందించారు. దానిపై స్పందించిన తహసీల్దార్ గోపాలకృష్ణ మంగళవారం స్వధార్ హోమ్‌కు వెళ్లి అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులను, విద్యార్థులకు పరామర్శించారు. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేఎంజే శక్తి సదర్ (స్వధార్‌హోం)లో 50మందికి పైగా ఆశ్రయం పొందుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ప్రతి నెలా 50కేజీల బియ్యం, వృద్ధులు, దివ్యాంగులు వంటివారికి పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తయారుచేసిన పలురకాల డిజైన్ మోడల్స్‌ను తహసీల్దార్ పరిశీలించి వారి ఉత్పత్తులను నేరుగా ప్రజలకు అమ్ముకునేలా ఓ షాపును ఏర్పాటుచేసి అందిస్తానని హామీ ఇచ్చారు. అర్జీ అందించిన ఒక్క రోజులోనే ఆయన స్పందించిన తీరుతో పలువురు తహసీల్దార్ గోపాలకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కటెవరంలో సర్వేపై విచారణ

మండలంలోని కటెవరం గ్రామంలోని గ్రామ సర్వే నెంబరు 371-1లోని కోర్టు కేసు పరిష్కారం చేసేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యలపై విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి

మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



ప్రసంగిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతు సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. భూమి లేని రైతులు, రైతు కూలీల సమస్యలపై మంగళవారం రైతు సదస్సు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కామర్స్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా మేమంతా ఉంటామని, రైతుల, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఈ సదస్సుకు ఆచార్య ఆర్. శివరామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. సదస్సులు సామాజిక సమరసత - జాతీయ అధ్యక్షులు శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పూర్వం రైతులు అనేకరకాల పంటలు పండించి వస్తు మార్పిడి పద్ధతి ద్వారా పంపిణీ చేసుకునేవారని, ప్రస్తుత రోజులలో ఆహార ధాన్యాల సాగుకంటే, వాణిజ్య పంటల వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రైతులు కూలీల మీద, విత్తన కంపెనీల మీద, ఎరువుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అలా కాకుండా రైతులే స్వయంగా విత్తనాలు ఎరువులను తయారు చేసుకొని, వ్యవసాయ అధికారులతో సంప్రదించి, ప్రకృతి వ్యవసాయంతో వాతావరణానికి తగిన పంటలను ఎంపిక చేసుకుంటే రైతుల జీవితాలు మెరుగుపడతాయని సూచించారు. శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి వ్యవసాయం లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరకు విక్రయించేలా చర్యలు చేపడితే దళారీ వ్యవస్థను రూపుమాపవచ్చు అని తెలియజేశారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం ఈ అంశాలపై మరింతగా పరిశోధనలు చేసి వ్యవసాయ, వ్యవసాయాధారిత రంగాలకు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎమ్.సురేష్ కుమార్, ఆచార్య అశోక్‌కుమార్, పలు జిల్లాల నుంచి రైతులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూనివర్సిటీలో పూర్తి సహకారం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య గంగాధరరావు

ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు

పెదకాకాని, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉంటాయని అందులో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కే గంగాధరరావు వెల్లడించారు. మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతుల కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పేరుందిన నిక్ కాళ్లు, చేతులు లేకపోయినా ప్రపంచంలో గొప్ప మోటివేషనల్ స్పీకర్‌గా నిలిచారన్నారు. అలాగే సుధా చంద్రన్, రవీంద్రజైన్ వంటి వారు ఎంతోమంది దివ్యాంగుల ప్రత్యేకతను చూపారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు లోపాలు ఉండొచ్చు కానీ వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమిస్తారన్నారు. దివ్యాంగులకు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దివ్యాంగులకు వర్సిటీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పూదోట ఆంటోనీ సునీల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు 2016 చట్టం అమలు చేసినట్లయితే ఆర్థికంగా, సామాజికంగా తమకు రావలసిన హక్కులు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కే. రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ ఎన్.రవికుమార్, మాజీ లైబ్రేరియన్ డాక్టర్ కోడెల వెంకటరావు, ఆచార్య సురేష్ కుమార్, వికాస కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు, కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య, వర్సిటీ ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన మాచవరం విద్యార్థులతో ఉపాధ్యాయులు

షూటింగ్ బాల్ పోటీల్లో మాచవరం విద్యార్థుల ప్రతిభ

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో మాచవరం విద్యార్థులు ప్రతిభ చూపినట్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు తెలిపారు. 43వ రాష్ట్రస్థాయి అండర్-19, 17 షూటింగ్ బాల్ పోటీలు అనంతపురంలో ఇటీవల జరిగాయి. ఈ పోటీలకు మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పి దుర్గాసాగర్, కె నిఖిల్ సౌరి, డి నాగచెంచు, కె ప్రణీత, టి శ్రీహరి, ఎం ప్రేమ్‌సుజిత్, షేక్ ఆరీఫ్, టి శృతి, జి చార్వి, ఎన్ మౌర్యా పాల్గొని ప్రతిభ చూపినట్లు చెప్పారు. ఈ పోటీలో బాలుర జట్టు ప్రథమ స్థానం, బాలికల జట్టు తృతీయ స్థానంలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

ఉపాధి హామీ పనులను గుర్తించండి

● ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): 2025-26 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళికను సిద్ధం చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ పనుల గురించి ఫీల్డ్ అసిస్టెంట్‌లకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మండలానికి రెండు వేల ఇంకుడు గుంటలు మంజూరు అయ్యాయని వాటిమీద ప్రత్యేక దృష్టిపెట్టి వేగవంతంగా పూర్తి చేయించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిమ్మ, దానిమ్మ, జామ, బత్తాయి, మామిడి, మునగ వంటి పంటలకు పూర్తి సబ్సిడీ ఇస్తుందని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ భార్గవ్, ఏపీవో రవి, టెక్నికల్ అసిస్టెంట్‌లు అజయ్, సురేష్‌బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాట్ సెంటర్ శాస్త్రవేత్త వెంకటరాములు

రైతులు పంటల బీమా చేయించుకోవాలి

● డాట్ సెంటర్ శాస్త్రవేత్త వెంకట రాములు

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: దాళ్వాలో అపరాల సాగుచేసే రైతులు పంటల బీమా చేయించుకోవాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త వెంకట రాములు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దొలప్పపూడి, మన్నవ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన శాస్త్రవేత్త వెంకటరాములు మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పంటల సాగులో యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అలాగే పల్లాకు తెగులు తట్టుకునే మినుము విత్తనాల చిరు సంచులను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో దేగల వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలి

● త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేష్‌బాబు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి మాయలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ త్రీటౌన్ పరిధిలో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. గత 2016వ సంవత్సరం నుంచి 2024కి మొత్తం కేసులు సుమారు 450 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఒక్క 2016 సంవత్సరంలోనే 300 కేసులు నమోదైనట్లు తెలిపారు. గతంతో పోలిస్తే నేరాల సంఖ్య తగ్గిందన్నారు. త్రీటౌన్ పరిధిలో జరిగిన పలు చోరీ కేసులలో 10మంది నిందితులను అరెస్టుచేసి వారివద్ద నుంచి సుమారు రూ.30 లక్షలు సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ సొత్తును బాధితులకు కోర్టు ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా పోలీసులమని బెదిరింపు కాల్స్ చేస్తే దగ్గరలోని పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇంటర్‌నేషనల్ కాల్స్, లోన్ యాప్‌లు, తెలియని కాల్స్‌కు జవాబులివ్వడం ఓటీలు, పిన్ నెంబర్లు చెప్పవద్దని, వారి చేతిలో మోసపోవద్దన్నారు. నేర నియంత్రణకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలి: ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి

కొల్లిపర, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులపై చిన్నచూపు తగదని ప్రేమతో ఆదరించాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ప్రాథమిక పాఠశాల అవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ అవయవ లోపాన్ని మరచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం దివ్యాంగులకు వివిధ రకాల ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రజాప్రతినిధులు, అధికారులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు సాల్మన్‌రాజు, ఝాన్సీలత, రిటైర్డ్ ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు సురేష్‌బాబు, పాపయ్య, ఫిజియోథెరపీ డాక్టర్ శివనాగమల్లేశ్వరరావు, గ్రామపెద్దలు భీమవరపు సంజీవరెడ్డి, భీమవరపు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవితా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు టౌన్, డిసెంబరు 3: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు భవితా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక భవితా కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భవితా కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బీ.రామారావు, నిడుబ్రోలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.